


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 27 నవంబరు 2021 సంపుటి : 03 సంచిక : 96 పేజీలు : 4 వెల : రూ 3-00



## నాయకుడు అనేవాడు డ్రామాలు చేయకూడదు: సీఎం జగన్



అమరావతి: చిత్తూరు పర్యటనలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ.. "నాయకుడు అనేవాడికి.. ప్రజలకు జరగాల్సిన మంచి సరైన పద్ధతిలో, అందరికి అందుతుందా లేదా అనేది తెలుసుకోవడం ముఖ్యం.. అంతేతప్ప.. బాధితుల దగ్గరకు వెళ్లి డ్రామాలు చేయడం కాదు. లీడర్ అంటే అక్కడకు వెళ్లి పనులు సరైన పద్ధతిలో జరుగుతున్నాయా లేదా పరిశీలించాలి. కార్యక్రమాలు సరైన పద్ధతిలో జరిగేలా చూడాలి" అని సీఎం జగన్ తెలిపారు. "ఈ సమయంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో అధికారులు నాకు స్పష్టంగా అర్థం అయ్యేలా చెప్పారు. ముఖ్యమంత్రి వస్తున్నారని.. అందుకోసం ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం అంత బిజీ అవుతారు. వరద బాధితులకు అండగా ఉండే పనులు వదిలేసి సీఎం పర్యటన మీద ఫోకస్ పెడతారు. ఫలితంగా సహాయక చర్యలు, కార్యక్రమాలు ఆగిపోయి.. సీఎం చుట్టూ జిల్లా యంత్రాంగం, మీడియా, హడావుడి తప్ప.. పనులు జరగవు అని సీనియర్ అధికారులు నాకు తెలిపారు. వారి మాటలు వాస్తవం అనిపించాయి. అందుకే నాకు వెళ్లాలని ఉన్నా.. కూడా వెళ్లలేదు. నా పర్యటన నాలుగు రోజులు ఆలస్యం అయినా పర్వాలేదు అని ఆగాను" అన్నారు సీఎం జగన్. "చిత్తూరు జిల్లాలో పర్యటించడానికి వచ్చిన ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు.. నన్ను ఉద్దేశించి.. "గాల్లోనే వచ్చి.. గాల్లోనే కలిసి పోతారు.. ఎక్కడో ఒక చోట శాశ్వతంగా కనుమరుగు అవుతారు.. నన్ను వ్యతిరేకించిన వైఎస్సార్ కూడా కాలగర్భంలో కలిసిపోయారు" అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలాంటి సమయంలో నాయకుడు అనేవాడు జనాల దగ్గరకు వెళ్లి.. వారితో మాట్లాడి.. ధైర్యం చెప్పి.. మీకు నేనున్నాను అనే నమ్మకం కలిగించాలి తప్ప. ఇలా వ్యక్తిగత విద్వేషాన్ని వెళ్లగక్కకూడదు. ఈ విషయంలో చంద్రబాబు సంస్కారానికి నా నమస్కారం" అంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

## వ్యవస్థలన్నీ ఒకే కుటుంబం వద్ద ఉంటే అది ప్రజాస్వామ్య వ్యవస్థకు సంకటం

కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య లక్షణాన్ని కోల్పోతే రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అటువంటి పార్టీలు ప్రజాస్వామ్యాన్ని ఎలా పరిరక్షించగలవని ప్రశ్నించారు. భారత రాజ్యాంగ దినోత్సవాల సందర్భంగా శుక్రవారం పార్లమెంటులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష పార్టీల ప్రతినిధి బృందం ఈ కార్యక్రమాన్ని బహిష్కరించింది. నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాలను నిర్వహిస్తున్న సందర్భంగా మోదీ దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగ నిర్మాణానికి కృషి చేసినవారందరికీ నివాళులర్పించారు. రాజ్యాంగానికి రాజ్యాంగ సభ 1949లో ఆమోదం తెలిపిందని, ఆ తర్వాత ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాలను నిర్వహించి, దీని నిర్మాణం వెనుక జరిగిన కృషి గురించి అందరికీ తెలియజేసి ఉండవలసిందని అన్నారు. కొందరు వ్యక్తులు అలా చేయలేదని దుయ్యబట్టారు. "మనం చేస్తున్నది తప్పు? ఒప్పు? అనే అంశాలను తెలుసుకోవడానికి కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష పార్టీల బృందం ఈ కార్యక్రమాలను బహిష్కరించడంతో, రాజకీయ పార్టీలు తమ ప్రజాస్వామిక లక్షణాన్ని కోల్పోకూడదని చెప్పారు. అలాంటి పార్టీలు ప్రజాస్వామ్యాన్ని ఏవిధంగా కాపాడగలుగుతాయని ప్రశ్నించారు. కాంగ్రెస్, టీఎంసీ సహా 14 ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని బహిష్కరించాయి. కాంగ్రెస్ పార్టీని నేరుగా ప్రస్తావించకుండా మోదీ మాట్లాడుతూ, కుటుంబాలు నాయకత్వం వహించే పార్టీలు రాజ్యాంగానికి అంకితమైనవారికి, ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం కలవారికి ఓ సమస్యగా మారుతున్నట్లు తెలిపారు. "కుటుంబం కోసం, కుటుంబం ద్వారా, కుటుంబం యొక్క పార్టీ... మరింత చెప్పవలసి ఉంటుందని నేను అనుకోవడం లేదు" అన్నారు. ఒకే కుటుంబంలోని అనేక తరాలు నిర్వహించే పార్టీ ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి అతి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. రాజ్యాంగ దినోత్సవాలను నిర్వహించడమంటే పార్లమెంటుకు గౌరవ వందనం చేయడమని పేర్కొన్నారు. మన రాజ్యాంగం కేవలం అనేక అధికరణల సమాహారం మాత్రమే కాదని, వేలాది సంవత్సరాల సమున్నత సంప్రదాయమని చెప్పారు. మన వైవిధ్యభరితమైన దేశాన్ని మన రాజ్యాంగం సమైక్యంగా ఉంచుతోందని తెలిపారు.

## కేసుల విచారణకు గడువును నిర్దేశించాలి : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : అందుబాటులో ఉండే సమయం పరిమితం కాబట్టి, కేసుల విచారణకు నిర్దిష్ట కాల పరిమితిని నిర్దేశించవలసిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఒకే కేసులో చెప్పిన వాదనలనే పునరావృతం చేయడానికి న్యాయవాదులు ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్యానించింది. కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సదర్భంగా జస్టిస్ ఏఎం ఖన్విల్కర్, జస్టిస్ సీటీ రవి కుమార్ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. కేసుల విచారణకు నిర్దిష్ట కాల పరిమితి ఉండాలనే ఆలోచన జస్టిస్ ఎంఎన్ వేంకటాచలయ్య భారత ప్రధాన న్యాయమూర్తిగా (1993-94) పని చేసిన కాలం నుంచి ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. దీనిపై ఇప్పుడు తీవ్రంగా ఆలోచించాలని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఉద్దేశించి మాట్లాడుతూ, చొరవ తీసుకోవాలని కోరింది. చాలా పరిమిత కాలం అందుబాటులో ఉందని, ఒకే వివాదంలో ఓ అంశంపై వినిపించిన వాదనలనే మళ్లీ వినిపించాలని న్యాయవాదులు ప్రయత్నిస్తున్నారని పేర్కొంది. ఇది ప్రస్తుతం జరుగుతోందని, ఇది ఇప్పటి అనుభవమని వివరించింది. దీంతో తుషార్ మెహతా స్పందిస్తూ, న్యాయమూర్తులు చొరవ తీసుకోగలరని, తాము కేవలం మద్దతు మాత్రమే ఇవ్వగలమని అన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఆలాపన్ బంధోపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (సీఏటీ) ప్రిన్సిపల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను కలకత్తా హైకోర్టు రద్దు చేసింది. హైకోర్టు తీర్పును కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఖన్విల్కర్, జస్టిస్ రవి కుమార్ మాట్లాడుతూ, కేసుల విచారణకు నిర్దిష్ట కాల పరిమితి ఉండాలన్నారు. దీనికి కేంద్రం చొరవ తీసుకోవాలన్నారు.

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు




హైదరాబాద్ : తెలంగాణలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. మొత్తం 12 స్థానాలకు నోటిఫికేషన్ వెలువడగా.. ఇందులో 6 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మరో 6 స్థానాలకు డిసెంబర్ 10న పోలింగ్ నిర్వహించనున్నారు.నిజామాబాద్ నుంచి కల్వకుంట్ల కవిత, రంగారెడ్డి నుంచి పట్నం మహేందర్ రెడ్డి, శంభీపూర్ రాజు, వరంగల్ నుంచి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విదితమే. ఆదిలాబాద్ జిల్లాలో 1, నల్లగొండ 1, మెదక్ 1, ఖమ్మం 1, కరీంనగర్ జిల్లాలో 2 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు డిసెంబర్ 10న జరగనున్నాయి.ఆదిలాబాద్ నుంచి దండె విఠల్, నల్లగొండ నుంచి ఎంసీ కోటిరెడ్డి, ఖమ్మం నుంచి తాతా మధు, మెదక్ నుంచి డాక్టర్ వంటేరి యాదవరెడ్డి, కరీంనగర్ నుంచి భానుప్రసాద్ రావు, ఎల్ రమణ బరిలో ఉన్నారు.

## ప్రజాసంక్షేమమే కేంద్రంగా అభివృద్ధి జరగాలి

ఉపరాష్ట్రపతి వెంకయ్య



న్యూఢిల్లీ: సమాజంలో ఏ ఒక్కరూ వెనుకబడకూడదన్నదే రాజ్యాంగకర్తల లక్ష్యమని ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు అన్నారు. నవ భారత నిర్మాణంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని చెప్పారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి మాట్లాడారు. రాజ్యాంగ రూపకర్తలకు నివాళర్పిస్తున్నాని చెప్పారు. రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న నవంబర్ 26 చారిత్రక దినం అని తెలిపారు.ప్రజాస్వామ్య దేశ తత్వాన్ని రాజ్యాంగ పీఠిక ప్రతిబింబించిందని చెప్పారు. ప్రజా సంక్షేమమే కేంద్రంగా అభివృద్ధి జరగాలని సూచించారు. భారతీయులంతా ఒక్కటే.. ఒకరి కోసం అందరం ఉన్నామని చెప్పారు. సవాళ్లకు అనుగుణంగా మార్చుకునే స్వభావం మన రాజ్యాంగానికి ఉందన్నారు. సురక్షిత, సుశిక్షిత, స్వాస్థ్య భారత్ మనందరి లక్ష్యం కావాలన్నారు.


## శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా జకియా

సాక్షి, అమరావతి/రాయచోటి: శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ పదవి తొలిసారి మైనారిటీ మహిళకు దక్కింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ జకియా ఖానమ్ డిప్యూటీ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఆమె పదవీ బాధ్యతలు చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆమెను స్వయంగా కుర్చీ వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జకియా మాట్లాడుతూ.. ఈ గౌరవప్రదమైన స్థానానికి తనను అర్హురాలుగా గుర్తించి మంచి ఉద్దేశంతో పదవి ఇచ్చినందుకు సీఎం జగన్‌కు రుణపడి ఉంటానన్నారు.మహిళల సంక్షేమ కోసం అనే పథకాలు అమలు చేస్తున్న సీఎం జగన్ మహిళా పక్షపతి అని నిరూపించుకున్నారని ఆమె కొనియాడారు. దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా ఉందన్నారు. ఒక సాధారణ గృహిణిగా ఉన్న తనకు సముచిత స్థానాన్ని కల్పించినందుకు మైనార్టీలందరూ హర్షించారని ఆమె పేర్కొన్నారు. మైనార్టీల సామాజిక, ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు తోడ్పడుతానని ఆమె భరోసా ఇచ్చారు.కాగా వైఎస్సార్ జిల్లా రాయచోటిలో మైనార్టీ వర్గాలకు ఎమ్మెల్సీ స్థానం ఇస్తానని హామీ ఇచ్చిన సీఎం వైఎస్ జగన్ తన మాట నిలబెట్టుకున్నారు. ఈక్రమంలో రాయచోటికి చెందిన జకియా ఖాన్మ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. మరో అడుగు ముందుకు వేసి ఆమెకు శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించారు.

జకియా ఖానమ్ నేపథ్యమిది..
పేరు: మయాన జకియా ఖానమ్
భర్త: దివంగత ఎం.అఫ్జల్ ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్
సంతానం: ముగ్గురు కుమార్తెలు,
ఒక కుమారుడు
చదువు: ఇంటర్మీడియెట్
పుట్టిన తేది: జనవరి 01, 1971
స్వస్థలం: రాయచోటి, వైఎస్సార్ జిల్లా
రాజకీయ నేపథ్యం: ఎమ్మెల్సీ (ఆగస్టు 20, 2020 నుంచి)



## బాబు అధ్యక్షతన నేడు టిడీపీ పొలిట్ బ్యూరో సమావేశం



అమరావతి: టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం పార్టీ అధినేత చంద్రబాబు అధ్యక్షతన కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరగనుంది. ఈ సమావేశంలో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పార్టీ సంస్థగత నిర్మాణంపై చర్చించనున్నారు. ఇటీవల అసెంబ్లీలో జరిగిన పరిణామాలనంతరం చంద్రబాబు మీడియా సమావేశంలో విలపించడం వంటి అంశం కూడా చర్చకు రానుంది. అధికారపార్టీ నేతల వ్యక్తిగత దూషణలు, తుపాను మరణాలు, పంట, ఆస్తి నష్టాలు, ముందస్తు చర్యల్లో ముఖ్యమంత్రి విఫలం, రైతుల మహాపాదయాత్రకు సంఘీభావం, పంచాయతీ నిధుల దారిమళ్లింపు, మున్సిపల్ ఎన్నికల విశ్లేషణ, జగన్ రెడ్డి కేంద్రీకృత విధానాలు, వికేంద్రీకరణకు తూట్లు, సోలార్ ఒప్పందంలో లక్ష కోట్ల స్కాంకు తెరతీయడం, బీసీ జనగణన పేరుతో మోసం, ఆర్థిక సంక్షోభం, వరి వేయవద్దంటూ క్రాఫ్ హాలిడే, సంస్థాగత నిర్మాణ బలం, టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి, పార్టీ నేతలపై కేసుల వంటి అంశాలపై పొలిట్ బ్యూరో సమావేశంలో చర్చించనున్నారు.

## చంద్రబాబుకు బీపీ.. ఇక్కడకెందుకు తీసుకొచ్చారయ్యా అంటూ అసహనం!



అమరావతి: వరద ప్రభావిత ప్రాంతాలు, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై విపక్షాలు, పచ్చ మీడియా ప్రచారం చేస్తోన్న అసత్యాలపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రులు స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి.. నెల్లూరులో చంద్రబాబుకు ఎదురైన చేదు అనుభవం గురించి అసెంబ్లీలో వెల్లడించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. "చంద్రబాబు నెల్లూరు పర్యటనకు వచ్చారు. సెంటర్‌కు వచ్చిన చంద్రబాబు.. ప్రజలను ఉద్దేశించి.. "ప్రభుత్వం నుంచి మీకు ఏమైనా అందాయా" అని ప్రశ్నించారు. అందుకు జనాలు అందాయి అని తెలిపారు. ఈ సమాధానం విన్న చంద్రబాబు తీవ్ర అసహనానికి గురయ్యారు.. ఇక్కడకెందుకు తీసుకొచ్చారయ్యా అంటూ టీడీపీ నేతలపై అసహనం వ్యక్తం చేశారు" అని బాలినేని తెలిపారు."ఒక్క నెల్లూరులోనే కాదు.. అన్ని ప్రాంతాల్లో.. పూర్తిగా 100 శాతం బాధితులకు అన్ని సహాయక చర్యలు అందాయి. ప్రభుత్వ చర్యలు చూసి చంద్రబాబుకు బీపీ పెరుగుతుంది. ఏం మాట్లాడుతున్నారో ఆయనకు అర్థం కావడం లేదు.

# సంపాదకీయం

శనివారం 27 నవంబరు 2021

## మూడు చట్టాలు.. ముప్పు తిప్పలు

గత ఏడాది కాలంగా రైతుల ఆందోళనకు కారణమైన మూడు కొత్త వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. నవంబర్ 19న దేశాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధాని మోదీ ఈ పెద్ద ప్రకటన చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో చట్టాల ఉపసంహరణ ప్రక్రియను ప్రారంభిస్తామని ప్రధాని చెప్పారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన తర్వాత కనీసం 3 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుంది. నవంబర్ 29 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. వ్యవసాయ చట్టాలను ఉపసంహరించడానికి జరుగుతున్న ప్రయత్నాల నేపథ్యంలో ఏదైనా చట్టం ఎలా ఉపసంహరించుకుంటారు? పార్లమెంటు సమావేశాల్లో ప్రభుత్వం ఎలాంటి విధానాన్ని అనుసరిస్తుంది? సుప్రీంకోర్టు ద్వారా కూడా చట్టాలను ఉపసంహరించుకునే అవకాశం ఉందా? మూడు వ్యవసాయ చట్టాలు ఏమిటి? ప్రభుత్వం ఎందుకు తీసుకొచ్చింది, రైతులు ఎందుకు నిరసనలు తెలిపారు? వంటి అంశాలను తెలుసుకుందాం.ఏదైనా చట్టాన్ని ఉపసంహరించుకునే ప్రక్రియ కూడా కొత్తగా చట్టం చేసిన విధంగానే ఉంటుంది. ముందుగా పార్లమెంట్ ఉభయ సభల్లో దీనికి సంబంధించిన బిల్లును ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. మెజారిటీ ప్రాతిపదికన ఈ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించవలసి ఉంటుంది. బిల్లు ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతి వద్దకు వెళ్తుంది. దానిపై రాష్ట్రపతి తన ముద్ర వేయాల్సి ఉంటుంది. రాష్ట్రపతి ముద్ర తర్వాత ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేస్తుంది. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే వ్యవసాయ చట్టాలు రద్దు అవుతాయి.ప్రభుత్వం మరో విధంగా కూడా ఈ పని చేయవచ్చు. సుప్రీంకోర్టు ద్వారా కూడా చట్టాన్ని ఉపసంహరించుకునే అవకాశమూ ఉంది. ప్రస్తుతం వ్యవసాయ చట్టాల విషయం సుప్రీం కోర్టు పరిశీలనలో కూడా ఉంది. ప్రభుత్వం కోరుకుంటే, ప్రత్యామ్నాయంగా సుప్రీంకోర్టులో అఫిడవిట్ ఇవ్వడం ద్వారా, ఈ చట్టాలను రద్దు చేయడానికి తన సమ్మతిని ఇవ్వవచ్చు. ఆ తర్వాత సుప్రీంకోర్టు తన న్యాయపరమైన ఉత్తర్వు ద్వారా కూడా చట్టాలను రద్దు చేయవచ్చు.రైతు ఉత్పత్తి-వాణిజ్యం చట్టంరైతుల ఉత్పత్తులను విక్రయించే అవకాశాలను పెంచాలని ప్రభుత్వం కోరుతోంది. ఈ చట్టం ద్వారా రైతులు తమ ఉత్పత్తులను మండీల వెలుపల ప్రైవేట్ కొనుగోలుదారులకు అధిక ధరలకు విక్రయించుకోగలుగుతారు. పెద్ద కార్పొరేట్ కొనుగోలుదారులకు చట్టం స్వేచ్ఛనిచ్చింది. ఈ బహిరంగ మినహాయింపు రాబోయే కాలంలో మండీల ఔచిత్యాన్ని అంతం చేస్తుంది. మార్కెట్‌లో కొరత ఉంటే తొలగించాలని, మార్కెట్ వ్యవస్థను చక్కదిద్దాలని చట్టాల్లో ఎక్కడా చెప్పలేదని రైతులు తెలిపారు.వ్యవసాయం (సాధికారత- రక్షణ) ధర హామీ- వ్యవసాయ సేవల ఒప్పందంప్రభుత్వ లాజిక్ వల్ల రైతులు, ప్రైవేట్ కంపెనీల మధ్య కాంట్రాక్టు వ్యవసాయానికి మార్గం తెరుస్తుంది. మీ భూమిని కొంత మొత్తానికి కాంట్రాక్టర్ కిరాయికి తీసుకుని దాని ప్రకారం పంటను ఉత్పత్తి చేసి మార్కెట్‌లో విక్రయిస్తారు.కాంట్రాక్టు వ్యవసాయం రైతులను బండెడ్ లేబర్‌గా మారుస్తుంది. నిరక్షరాస్యులైన రైతులు ఒప్పంద వ్యవసాయ నిబంధనలలో చిక్కుకుపోతారు. అలాగే రైతుకు, కాంట్రాక్టర్‌కు మధ్య ఏదైనా వివాదం ఏర్పడితే, అప్పుడు రైతు పక్షం బలహీనంగా ఉంటుంది. ఎందుకంటే, కాంట్రాక్టర్ ఖర్చుతో కూడిన న్యాయవాది సహాయంతో న్యాయస్థానాల్లో పోరాడ గలడు. ఇక్కడ రైతుకు అన్యాయం జరిగితే ప్రశ్నించే అవకాశం ఉండదు. రైతు ఉత్పత్తి నిల్వ ? వాణిజ్యంవ్యవసాయ ఉత్పత్తులను డిపాజిట్ చేసేందుకు ప్రైవేట్ పెట్టుబడులకు మినహాయింపు ఉంటుందని, సరైన ధర వచ్చినప్పుడే రైతులు పంటను అమ్ముకుంటారన్నది ప్రభుత్వ వాదన . అంటే రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకుని సరైన ధర వచ్చినప్పుడే విక్రయించుకోగలుగుతారు.దీంతో హోర్డింగ్, బ్లాక్ మార్కెటింగ్‌కు ప్రోత్సాహం లభిస్తుందన్నది రైతుల వాదన. చాలా మంది రైతులకు పంట నిల్వ చేసేందుకు స్థలం లేదు. దీనితో పాటు రైతులకు తదుపరి పంటకు కూడా నగదు అవసరం అవుతుంది. అటువంటి పరిస్థితిలో పంటను అమ్మకుండా నిలువ చేసుకోవడం కష్టం.

# తమ్ముళ్లలో జూనియర్ ఎన్టీఆర్ పై నిరాశ

విజయవాడ, నవంబర్ 26, (న్యూస్ పల్స్)ఏపీ అసెంబ్లీ ఘటనపై ఎన్టీఆర్ తీరు.. సింహాద్రి, ఆది.. సినిమాల తరహాలో ఉంటుంది అనుకుంటే చాగంటి ప్రవచనాల్లా చెప్పారంటూ టీడీపీ సీనియర్ నేతలు వర్ల రామయ్య, బుద్దా వెంకన్నలు మండిపడ్డారు. నిజమే.. బాలకృష్ణలా.. భరతం పడతాం.. ఖబడ్దార్.. ఇంకోసారి రిపీట్ అయితే ఊరుకోం.. లాంటి స్పైసీ పదాలు బుడ్డోడి నోటి నుంచి ఒక్కటి కూడా రాలేదు. చాగంటిలానే సూక్తులు చెప్పి.. మమ అనిపించారు. మామూలుగా వేరే ఏదైనా విషయం అయితే.. ఇంతలా కాంట్రవర్సీ అయ్యేది కాదేమో. ఎన్టీఆర్ మేనత్త భువనేశ్వరి బాధితురాలు కావడం.. బాధించిన వాళ్లు ఎన్టీఆర్ సన్నిహితులు కొడాలి నాని, వల్లభనేని వంశీలు అవడం వల్లే.. ఇంత రచ్చ.. పొలిటికల్ రగడ.జూనియర్ ఎన్టీయార్ అంటే కొడాలి నానికి, వల్లభనేని వంశీకి చాలా భయం. ఎన్టీయార్ వార్నింగ్ ఇస్తే వాళ్లిద్దరూ తోకలు ముడుచుకుని పోతారు. ఎన్టీయార్ స్పందించిన తీరు చూసి ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త బాధపడ్డారు.. అంటూ టీడీపీ ప్రముఖులు ఎన్టీఆర్‌ను నేరుగా టార్గెట్ చేశారు. అది కూడా రెండు రోజుల తర్వాత టీడీపీ సీనియర్లు ఇలా బహిరంగ వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. మొత్తం ఎపిసోడ్‌లో జూనియర్ రియాక్షన్ తీవ్ర వివాదాస్పదమవుతోంది. ఎన్టీఆర్‌పై టీడీపీ వర్గాలు గుర్రుగా ఉన్నాయి. మొత్తం వీడియో మెసేజ్‌లో ఒక్కసారైనా.. ఇంకోసారి ఇలా చేస్తే బాగుండదని హెచ్చరించకపోవడం దారుణమంటున్నారు. ఏదో స్పందించాలి కాబట్టి.. స్పందించారని పెదవి విరుస్తున్నారు. అటు, వైసీపీ శ్రేణులు సైతం జూనియర్‌ను సోషల్ మీడియాలో ఆటాడుకుంటున్నారు. ఎన్టీఆర్...నువ్వు ఎంత స్పందించినా ఆ కుటుంబ సభ్యుడిగా వాళ్లు ఎప్పటికీ నిన్ను భావించరంటూ సెటైర్లు వేశారు. ట్రోల్స్ కూడా బాగానే వైరల్ అయ్యాయి. ఇలా.. ఒక్క వీడియోతోనే బాగా బద్నామ్ అయ్యారు జూనియర్. కొడాలి నాని, వల్లభనేని వంశీలకు.. ఎన్టీఆర్ ఎంత చెబితే అంత. అయినా, వారిని గట్టిగా హెచ్చరించకుండా.. వారితో క్షమాపణలు చెప్పించకుండా.. ఇలా కర్ర విరగకుండా, పాము చావకుండా.. ఎన్టీఆర్ వీడియోతో రక్తి కట్టించారని అంతా విమర్శిస్తున్నారు. అందుకే, వర్ల రామయ్య ఓ అడుగు ముందుకేసి.. మీ నాన్న సీతయ్య బతికుంటేనా? అంటూ ఎన్టీఆర్ పరువంతా తీసిపారేశారు. అటు, కొడాలి నాని మాత్రం ఎన్టీఆర్‌తో తమకెలాంటి సంబంధాలు లేవని.. ఒకప్పుడు తామంతా ఒకటే కానీ, ఇప్పుడు కాదన్నట్టు వివరణ ఇవ్వడం వెనుక జూనియర్ ఆదేశాలు ఉన్నాయని అనుమానిస్తున్నారు.కాస్త లేటైనా.. లేటెస్ట్‌గా వర్ల రామయ్య, బుద్దా వెంకన్నలు జూనియర్‌ను టార్గెట్ చేయడం.. వ్యూహాత్మకమే అంటున్నారు. ఎన్టీఆర్ గోడ మీది పిల్లి లాంటి వాడనే విషయం బట్టబయలు చేయడమే వీరి ఉద్దేశ్యమని భావిస్తున్నారు. జూనియర్‌ను నమ్ముకుంటే ఉపయోగం లేదని.. పార్టీ కోసం ఆయన చేసిందీ.. చేస్తున్నాదీ..

చేయబోయేదీ.. ఏమీ లేదు.. ఏమీ ఉండదు అని నందమూరి అభిమానులకు తెలిసొచ్చేలా చేస్తున్నారని చెబుతున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమాకు సమస్యలు రాకుండా చూసుకోవాలనే తాపత్రయంతోనే ఎన్టీఆర్ ఆ మేరకైనా స్పందించారని.. లేదంటే ఆ వీడియో కూడా వదిలే వారు కాదని అంటున్నారు. ఇలా ఎన్టీఆర్‌కు టీడీపీపై గానీ, నందమూరి కుటుంబం మీద కానీ.. అసలేమాత్రం ప్రేమాభిమానాలు లేవని తాజా ఎపిసోడ్‌తో తేలిపోయిందని టీడీపీ నేతలు, ప్రజలు క్లారిటీకి వచ్చేస్తున్నారు. అందుకే, జూనియర్‌ను నమ్ముకొని ఎలాంటి ప్రయోజనం లేదు. ఎన్టీఆర్ దండగ..అంటున్నారు

# చిరు ఆగ్రహమేనా...

విజయవాడ, నవంబర్ 26, (న్యూస్ పల్స్)సీఎం జగన్‌రెడ్డిపై చిరంజీవి తిరుగుబాటు బావుటా ఎగరేశారు. ఆన్‌లైన్ టికెటింగ్‌ను సమర్థిస్తూనే.. టికెట్ ధరలు తగ్గించడాన్ని మాత్రం తప్పుబట్టారు. దేశమంతా ఓ లెక్క.. మీరు మరోలెక్క.. వ్యవహరిస్తున్నారంటూ విమర్శించారు. సినీ పరిశ్రమకు మేలు చేయాలని.. థియేటర్ల మనుగడ కాపాడాలని.. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ట్విట్టర్‌లో చిరంజీవి విజ్ఞప్తి చేశారు. చాలా జాగ్రత్తగా.. బాగా ఆలోచించి.. ఏరికూరి పదాలు వాడుతూ.. సీఎం జగన్‌ను నేరుగా విమర్శించకుండా.. పరోక్షంగా ఆయన విధానాన్ని తీవ్రంగా తప్పుబట్టేలా.. మెగాస్టార్ వ్యూహాత్మకంగా ఈ ట్వీట్ చేశారని తెలుస్తోంది.పదాలు పాజిటివ్‌గా ఉన్నా.. మీనింగ్ మాత్రం జగన్‌ను మెయిన్‌గా టార్గెట్ చేస్తోంది. మెగాస్టార్ నుంచి ఇలాంటి ట్వీట్.. జగన్ ప్రభుత్వానికి, వైసీపీకి ఊహించని షాక్ అనే చెబుతున్నారు. థియేటర్లపై ఇటీవల దూకుడుగా, టార్గెటెడ్‌గా వెళ్తున్న ఏపీ సర్కారుకు ఇన్నాళ్లూ వంతపాడుతూ వచ్చిన మెగాస్టార్.. సడెన్‌గా ప్రభుత్వ తప్పులను సుతిమెత్తగా, నేరుగా ఎత్తి చూపడం సంచలనంగా మారింది.జగన్‌రెడ్డి-చిరంజీవిల మధ్య ఇటీవల సత్సంబంధాలు ఏర్పడ్డాయి. మెగాస్టార్ దంపతులు తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లి మరీ జగన్ ఫ్యామిలీని కలిశారు. విందు భోజనం చేశారు. ఆ తర్వాత చిరంజీవితో సహా టాలీవుడ్ పెద్దలంతా పలుమార్లు సీఎం జగన్‌రెడ్డితో సమావేశమయ్యారు. అంతవరకూ బాగానే ఉంది. ఆ తర్వాతే విషయం బెడిసికొట్టింది. బయటకు చెప్పుకోలేకపోతున్నా.. జగన్ సర్కారు చేస్తున్న టార్చర్‌కు సినీ పరిశ్రమ విలవిల్లాడిపోతోందని అంటున్నారు. అందుకే, ఈమధ్య ఓ ఫంక్షన్‌లో.. సీఎం జగన్‌ను బహిరంగంగానే వేడుకున్నారు చిరంజీవి. ప్లీజ్.. దయచేసి.. పరిశ్రమను కాపాడండి.. మా విన్నపాలు నెరవేర్చండి అంటూ.. కాళ్ల మీద పడినంత పని చేశారు. ఓవైపు తమ్ముడు పవన్‌కల్యాణ్.. జగన్ ప్రభుత్వానికి, మంత్రి పేర్ని నానికి తలంటుతుంటే.. అన్నయ్య మాత్రం ఇలా రిక్వెస్ట్ మోడ్‌లో విజ్ఞప్తులు చేస్తూ.. జగన్‌రెడ్డిపై నాటు-నీటుగా ఒత్తిడి పెంచారు. అయినా.. అన్నదమ్ముల ప్రయత్నాలు ఏమాత్రం సఫలం కాలేదు. ఏపీలో ఆన్‌లైన్ టికెటింగ్‌తో పాటు బెనిఫిట్స్ షోలు రద్దు చేయడం.. టికెట్ ధరలను ప్రభుత్వమే నిర్ణయించేలా.. సవరణ బిల్లు తీసుకురావడంతో.. టాలీవుడ్‌తో పాటు మెగా బ్రదర్స్ ఉలిక్కిపడ్డారు. త్వరలోనే ఇటు భీమ్లా నాయక్.. అటు ఆచార్య.. రిలీజ్ కాబోతున్నాయి. సర్కారు నిర్ణయం ఆ సినిమా కలెక్షన్లపై తీవ్ర ప్రభావం చూపడం ఖాయం. అందుకే, చిరంజీవి మరోసారి జగన్‌కు రిక్వెస్ట్ పంపించారు. మునపటిలా బాబ్బాబు.. అనే తరహాలో కాకుండా.. ఇది కరెక్ట్ కాదు.. టికెట్ ధరలు ప్రభుత్వమే నిర్ణయించడమేంటి? అదెలా కుదురుతుంది? ఇంత నష్టం జరుగుతుంది.. ఇన్ని కుటుంబాలు రోడ్డున పడుతాయి.. అనే పదాలు వాడకుండా.. అదే అర్థం వచ్చాలా.. నీట్‌గా ట్వీట్ చేశారు ఆచార్య. ఈ ట్వీట్‌ను బట్టి.. జగన్‌రెడ్డిని టాలీవుడ్ దోషిగా చూస్తోందని తేలిపోతోంది. అందుకే, చిరంజీవి ట్వీట్.. వైసీపీని షేక్ చేస్తోంది. మెగాస్టార్ రఫ్ఫాడించారంటూ ఇండస్ట్రీ విజిల్స్ వేస్తోంది. మరి, జగన్‌రెడ్డి రియాక్షన్ ఎలా వస్తుందో చూడాలి...

# రెండు పార్టీల్లోనూ సేమ్ సీన్

తిరుపతి, నవంబర్ 36, (న్యూస్ పల్స్)ప్రజలు ఎన్నుకొన్న ఎమ్మెల్యే ఎలా ఉండాలి ? ఎక్కడ ఉండాలి ? అనే ప్రశ్నలు దాదాపు పాతిక నియోజకవర్గాల్లో తెరమీదికి వస్తు న్నాయి. దీనికి కారణం.. సదరు ఎమ్మెల్యేల వైఖరేనని అంటున్నారు పరిశీలకులు. నిజానికి ఏ నియోజకవర్గంలో అయినా.. ఎమ్మెల్యేపై ప్రజలు చాలా ఆశలు పెట్టుకుంటారు. తమ సమస్యలు పరిష్కరించాలని.. పిలిస్తే.. పలికేలా ఉండాలని కూడా ఆశిస్తారు. గతంలో చంద్రబాబు హయాంలో కొందరు ఎమ్మెల్యేలు తమ వ్యాపారాల్లో తలమునకలై? పొరుగు రాష్ట్రాల్లో తిష్టవేశారు. దీంతో చాన్నాళ్లు ఎదురు చూసిన చంద్రబాబు.. చివరికి ఇంటికి పిలిచి.. వార్నింగ్ ఇచ్చి పంపించారు. ఎన్నికల్లో టికెట్ కావాలో.. వ్యాపారాలు కావాలో తేల్చుకోమని తెగేసి చెప్పారు.దీంతో కొందరు లైన్‌లోకి వచ్చారు. మరికొందరు ఎదురు తిరిగినట్టు వ్యవహరించారు. దీంతో అలాంటి వారికి టికెట్లు ఇవ్వలేదు. చంద్రబాబు. అయితే.. ఇప్పుడు వైసీపీలోనూ ఇలానే వ్యవహరిస్తున్నారు పాతిక మంది వరకు ఎమ్మెల్యేలు. చాలా మంది ఎమ్మెల్యేలు వ్యాపారాల్లో ఆరితేరుతున్న వారే. స్థానికంగా కొందరికి వ్యాపారాలు ఉంటే.. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణల్లో వ్యాపార సామ్రాజ్యాలను ఏర్పాటు చేసుకున్నారు. నిజానికి అవి వీరికి చాలా ముఖ్యమే. వాటి నుంచి వస్తున్న ఆదాయంతోనే ఇక్కడ రాజకీయాలు చేస్తున్నారనేది విశ్వసించాల్సిన అంశమే. అయితే.. అదే సమయంలో నియోజకవర్గాన్ని కూడా పట్టించుకోవాలి కదా! అంటే.. మాత్రం వీరు మౌనం వహిస్తున్నారు.కనిగిరి నుంచి మొదలు పెడితే.. అనంతపురం వరకు చాలా మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు.. వ్యాపారాలు చేసుకుంటున్నారు. వీరంతా పొరుగున ఉన్న కర్ణాటకలోని బెంగళూరులో విద్యాసంస్థలు, టెక్స్‌టైల్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇక, ఉభయ గోదావరి, కృష్ణా, విశాఖ, గుంటూరు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు.. తెలంగాణలోని హైదరాబాద్ కేంద్రంగా వ్యాపార సామ్రాజ్యాలు నిర్వహిస్తున్నారు. గతంలో ఉన్న పార్టీల్లోనే వీరు ఆర్థికంగా ఎదగడానికి ఇవి దోహదపడ్డాయి. అయితే.. దీనిని ఎవరూ కాదనరు. కానీ, అదే సమయంలో నియోజకవర్గాలను గాలికి వదిలేయడమే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.వైసీపీకి చెందిన కొందరు యువ ఎమ్మెల్యేలు బెంగళూరు రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో మునిగి తేలుతుండడంతో పాటు వారు నియోజకవర్గాల్లో కార్యక్రమాల కోసం కొందరు అనుచరులకు పెత్తనం అప్పగించారు. దీంతో వారిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇక నెల్లూరు, చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు మినహా అందరికి చెన్నై కేంద్రంగా చిన్నదో, పెద్దదో వ్యాపారం ఉంది. వీరిలో చాలా మందికి చెన్నైలోనే ఇళ్లు ఉన్నాయి. వీరంతా వారంలో మూడు, నాలుగు రోజులు అక్కడే ఉండడం? వ్యవహారం అంతా ఫోన్ల మీదే నడిపిస్తుండడంతో కార్యకర్తలకు ఎమ్మెల్యేను కలిసే అవకాశమే ఉండడం లేదు.ఇక హైదరాబాద్‌లో వ్యాపారాలు లేని ఏపీ ఎమ్మెల్యేలను వేళ్ల మీదే లెక్క పెట్టవచ్చు. చాలా మంది ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో ఉండకపోవడంతో వారికి కార్యకర్తలు, ప్రజలతో గ్యాప్ వస్తోంది. మరి కొందరు ఎమ్మెల్యేలు మాత్రం అన్ని కోట్లు ఖర్చు పెట్టి గెలిచినా ఇక్కడ నిధులు లేవు.. సంపాదన లేదు.. అలాంటప్పుడే ఏదో ఒకటి చేసి అయినా సంపాదించుకోవాలి కదా ? అని అధిష్టానంపై గుర్రుగా ఉన్నారు. వీరి వ్యవహారాలపై ప్రభుత్వ రాజకీయ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సమీక్ష చేశారు. మరో 15 రోజుల్లో నియోజకవర్గాల్లో ఉండాలని ఆదేశించారు. నెలకు రెండు వారాలైనా నియోజకవర్గాల్లో ఉండాలని.. వారం రోజులు ప్రజల్లోనే ఉండాలని నిర్దేశించారు. మరి.. వీరు వింటారా? పద్ధతి మార్చుకుంటారా? చూడాలి..!

# స్మగ్లర్లను ఛేజ్ చేసిన పోలీసులు

కడప నవంబర్ 36, (న్యూస్ పల్స్) కడప జిల్లా ఖాజీపేట మండలం, చిల్ల కనం సమీపంలోని నల్లమల్ల అటవీ ప్రాంతం నుండి సుమారు 50 మంది తమిళ కూలీలతో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న స్మగ్లర్లను సినీ ఫక్కీలో చేజ్ చేసి ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. ఖాజీపేట నుండి ప్రొద్దుటూరు వైపు ఆల్విన్ లారీ లో పారిపోతున్న స్మగ్లర్లను మైదుకూరు పట్టణ శివారులోని ఫ్లైఓవర్ వద్ద అదుపులోకి తీసుకునేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రయత్నించారు. తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా ఫారెస్ట్ అధికారుల పై చేసిన తమిళ కూలీల దాడిలో ఖాజీపేట సెక్షన్ ఆఫీసర్ ఖాజావలి గాయపడ్డారు. తమిళ కూలీల మూకుమ్మడి దాడి ని ఎదుర్కొని నలుగురు తమిళ కూలీలను అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున సినీఫక్కీలో జరిగిన చేజ్ లో నలుగురు తమిళ స్మగ్లర్లను అరెస్టు చేసి, స్వాధీనం చేసుకున్న ఐదు ఎర్రచందనం దుంగలను, ఒక ఆల్విన్ లారీని... ప్రొద్దుటూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ కు తరలించారు. ఫారెస్ట్ అధికారుల నుండి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా... ఆల్విన్ లారీ నుండి దూకి ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలపాలైనట్లు విశ్వసనీయ సమాచారం.

# ఐరోపాలో కొత్త కరోనా కలకలం

లండన్, నవంబర్ 26, (న్యూస్ పల్స్)ఐరోపాలో మరోసారి కరోనా కల్లోలం కొనసాగుతుండగా.. దక్షిణాఫ్రికాలో కొత్తరకం వేరియంట్ బయటపడటం ఆందోళన వ్యక్తమవుతోంది. దక్షిణాఫ్రికా, బోట్సవానాలో బయటపడిన ః.1.1529 రకం వేరియంట్ అసాధారణ రీతిలో మ్యుటేషన్ చెందుతున్నట్టు గుర్తించారు. దీంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అధికారులు అత్యవసరంగా సమావేశమై చర్చించారు. ః.1.1529 వేరియంట్ అసాధారణంగా పెద్ద సంఖ్యలో ఉత్పరివర్తనాలను కలిగి ఉందని యూసీఎల్ జెనెటిక్స్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ బల్లౌక్స్ అన్నారు.ఈ వేరియంట్ రోగనిరోధక వ్యవస్థను ఏమార్చి వ్యాప్తిచెందుతున్నట్టు పేర్కొన్నారు. దీర్ఘకాలిక సంక్రమణ సమయంలో రోగనిరోధక శక్తి తగ్గిన వ్యక్తిలో బహుశా చికిత్స తీసుకోని ఊఎ/ఒఎఆా రోగిలో కొత్తరకం పుట్టి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సైన్స్ మీడియా సెంటర్‌లోని ఓ ప్రకటన ఇచ్చారు. ఇది ఎంతవరకు వ్యాప్తి చెందుతుందో ఈ దశలో అంచనా వేయడం కష్టమని బల్లౌక్స్ చెప్పారు

# టమాటాతో కోటీశ్వరుడు



కర్నూలు నవంబర్ 26, (న్యూస్ పల్స్)పెట్రోల్ వంద దాటింది.. దాని వెన్నంటే డీజిల్ కూడా పరుగులు పెడుతోంది. గ్యాస్.. గుదిబండగా మారింది. ఇప్పుడు టమోటా కూడా.. మాడు పగలకొడుతోంది. 50? 60 కాదు 100 అయింది. 130 తాకింది. ఇంకా పైపైకే రేటు వెళ్తుందని అంటున్నారు. ఒక్క మదనపల్లే కాదు.. తెలుగు రాష్ట్రాల్లో ఏ మార్కెట్‌కు వెళ్లినా ఇదే సీన్. ముట్టుకుంటేనే టమాట.. మంట పుట్టిస్తోంది. చెన్నైలో 140 రూపాయలు పెట్టినా టమాటా లేదు. నవంబర్ మొదటి వారంలో 20 నుంచి 30 రూపాయల మధ్య ఉన్న రేటు.. కేవలం 20 రోజుల్లోనే సెంచరీ కొట్టింది. భారీ వర్షాలు, తుపానులతో దేశంలోని చాలా ప్రాంతాల్లో పంట డ్యామేజ్ అయింది. దిగుబడి మీద ఫుల్ ఎఫెక్ట్ పడింది. పొలంలో పంట ఉన్నా కోసే పరిస్థితులు లేకపోవడం.. వర్షం నీటితో ఇబ్బందులు రావడంతో మార్కెట్‌లోకి పంట రావడం లేదు. వర్షం దెబ్బకు పంట నాణ్యత కూడా తగ్గింది.ఏపీలో ఏటా లక్షా 43 వేల ఎకరాల్లో 2.27 లక్షల టన్నుల టమాటా సాగవుతుంది. అందులోనూ ఎక్కువ భాగం చిత్తూరు, అనంతపురం జిల్లాల్లోనే పండుతుంది. ఆ ప్రాంతాల్లోనే ప్రస్తుతం వర్షాలు భారీగా కురుస్తుండడంతో పంట తీవ్రంగా దెబ్బతినడం, రవాణా చేయడానికి వీలు లేకుండా రోడ్లు, బ్రిడ్జిలు ధ్వంసం కావడంతో టమాటా రేట్లు విపరీతంగా పెరిగిపోయినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో కర్నూలు జిల్లాలో టమోటా రైతుకు కోటి రూపాయల మేర దిగుబడి వచ్చింది. కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ కుటుంబానికి టమాట రూపంలో కాసుల పంట ఇంటికి వచ్చింది. మహమ్మద్ రఫీ , సైబా, ఉషాలాం లది ఉమ్మడి కుటుంబం. తమకు ఉన్న వంద ఎకరాల పొలంలో 40 ఎకరాల్లో వారు టమోటా పంట సాగు చేశారు. ప్రస్తుతం కిలో రూ.100 దాటిన నేపథ్యంలో వారికి అదిరిపోయే లాభం వచ్చింది. ఇప్పటివరకు 80 లక్షలకుపైగా రాబడి వచ్చింది. రానున్న రోజుల్లో మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉందని సదరు రైతు చెబుతున్నాడు.

# స్టీల్ ప్లాంట్ కార్మికుల వంటా ? వార్పు

విశాఖపట్నం విశాఖ లో స్టీల్ ప్లాంట్ కార్మికులు వంటా ? వార్పు నిర్వహించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం కూర్మన్నపాలెం, పెదగంట్యాడ, తెలుగు తల్లి విగ్రహం, స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం కూడలిలో వంటా- వార్పు కార్యాక్రమం జరిగింది. కార్మికులు, కార్మిక సంఘాల నేతలు, నిర్వాసితులు, వివిధ రాజకీయ పక్ష నేతలు, ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరగబడుతున్న వరద బాధితులు

హిందూపూర్ పట్టణంలో చెరువు, కాలువ ముంపు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లను, నీరు చేరిన ఇళ్లను మున్సిపల్ అధికారులు కూల్చివేస్తారని, ఇలాగైతే తాము బతికేది ఎలా అంటూ చౌడేశ్వరీ కాలనీలోని ముంపు బాధితులు రోడ్డెక్కారు.హిందూపురం-పెనుకొండ ప్రధాన రహదారిలో ప్రభుత్వం ఇచ్చిన నిత్యావసర వస్తువులను పారబోసి, రాస్తారోకో నిర్వహించారు. మున్సిపల్ అధికారులు ఇళ్లకు రెడ్ మార్కు వేస్తుండటంతో వాటిని తొలగిస్తారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

నిత్యావసర వస్తువులు, రూ.2 వేలు ఇచ్చి ఇళ్లు కూల్చివేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు మీద బైఠాయించిన విషయం వైకాపా నాయకులకు తెలియడంతో, వారు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి చేరుకొని సముదాయించారు. ఇళ్లను కూల్చివేసేది లేదని పేర్కొన్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, భవిష్యత్తులో, మరో నాలుగు రోజుల్లో వరదలు వస్తే, ఏఏ ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు వస్తుంది.. ఏఏ ఇళ్లు మునుగుతాయి అనే విషయాలు తెలియడంతో పాటు ఎలాంటి సహాయక చర్యలు చేపట్టాలనే అంశాలపై ప్రణాళిక రూపొందించడానికి మాత్రమే గుర్తిస్తున్నామని పేర్కొన్నారు. ఇళ్లు కూల్చివేయడానికి మార్కింగ్ ఇవ్వడం లేదని తెలిపారు

# సిక్కోలులో దూసుకొస్తున్న రామ్మోహన్...

శ్రీకాకుళం, నవంబర్ 26, (న్యూస్ పల్స్)వీడు ఆరడుగుల బుల్లెట్టూ.. ధైర్యం నింపిన రాకెట్టూ' అంటూ అత్తారింటికి దారేది సినిమాలో పవర్స్టార్ పవన్ను వర్ణించిన పాట అభిమానుల్నే కాదు అందరినీ అలరించింది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కూడా అలాంటి ఓ బుల్లెట్టే ఉంది. తెలుగుదేశం పార్టీలో బుల్లెట్లా ముందుకు దూసుకొచ్చింది. ఆ బుల్లెట్ మరెవరో కాదు శ్రీకాకుళం టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు. 2014లో 2019లో జరిగిన లోక్సభ ఎన్నికల్లో రామ్మోహన్నాయుడు వరుసగా శ్రీకాకుళం నుంచి టీడీపీ ఎంపీగా ఎన్నికయ్యారు. కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం సందర్భంగా రామ్మోహన్నాయుడు హిందీలో అనర్గళంగా మాట్లాడిన తీరుతో సభలో ఉన్న అందరినీ ఆకట్టుకుని ఔరా అనిపించుకున్నారు. ఆంధ్రప్రదేశ్కు జరిగిన అన్యాయాన్ని తీవ్రంగా ఎండగట్టి యావద్దేశం దృష్టినీ ఆకర్షించారు రామ్మోహన్నాయుడు. దివంగత మాజీ లోక్సభ స్పీకర్, నాన్న కింజరాపు ఎర్రంనాయుడి రాజకీయ వారసత్వాన్ని రామ్మోహన్నాయుడు అక్షరాలా పుణికిపుచ్చుకున్నారు. ఎర్రంనాయుడి రాజకీయ ఒరవడినే కొనసాగిస్తున్నారు. ఎంపీగా ఎన్నికైన నాలుగేళ్లలోనే నాన్న వారసత్వాన్ని రామ్మోహన్నాయుడు నిలబెట్టారు. చిన్నతనంలో ఎలాంటి రాజకీయ నీడ పడకుండా పెరిగిన రామ్మోహన్నాయుడు.. ఎంపీగా పోటీ చేసే వయస్సు కూడా రాక ముందే అభ్యర్థిగా ఖరారైన యువ నేత రామ్మోహన్నాయుడు. ఎంపీగా విజయాలు సాధించిన ఆయన భయంతో, బాధ్యతతో, క్రమశిక్షణతో ఎదిగారు. పార్లమెంట్లో రామ్మోహన్నాయుడి గుణాత్మక పనితీరు, వ్యక్తిగత కృషి ఆధారంగా 2020లో సంసద్ రత్న 'జ్యూరీ కమిటీ స్పెషల్ అవార్డు' అందుకున్నారు. అతి చిన్న వయస్సులోనే సంసద్ రత్న అవార్డు అందుకుని రామ్మోహన్నాయుడు రికార్డులకెక్కారు. తన పనితనంలో, దూసుకుపోయే తత్వంతో పార్లమెంట్ పబ్లిక్ అండర్టేకింగ్స్ కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు. బుల్లెట్లా దూసుకుపోయే రామ్మోహన్నాయుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మినిష్టర్ కొడాలి నానిని ఆయన ఇలాఖా గుడివాడలోనే విమర్శించగల దమ్మున్నోడు రామ్మోహన్నాయుడు. రాజకీయ భిక్షపెట్టిన టీడీపీకి కొడాలి వెన్నుపోటు పొడిచారని ఆక్షేపించారు. జగన్ పిరికివాడని, వేల కిలోమీటర్లు నడిచినా బెణకని ఆయన కాలు ఢిల్లీ టూర్ అనగానే ఎందుకు బెణికిందంటూ సూటిగా ప్రశ్నించగల సత్తా ఉన్న నేత రామ్మోహన్నాయుడు. టీడీపీ ఏ కార్యక్రమం తలపెట్టినా ముందువరసలో నిలబడే నిబద్ధతగల యువ నేత రామ్మోహన్నాయుడు. పార్టీ నిర్దేశించిన పలు నిరసన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని అరెస్టులు కూడా అయ్యారు. ఆంధ్రప్రదేశ్కు అన్యాయం జరిగిన ప్రతిసారి పార్లమెంట్ ఆవరణలో టీడీపీ ప్రతి నిరసన కార్యక్రమంలోనూ రామ్మోహన్ పాత్ర తప్పకుండా ఉండాల్సిందే. విశాఖపట్నంలో రైల్వే జోన్ ఎంత అవసరమో స్పష్టంగా వివరిస్తూ 2017లో లోక్సభ స్పీకర్ సుమిత్ర మహాజన్కు లేఖ రాశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేట్ పరం విషయంలో ఏపీ పట్ల సవతితల్లి విధానం ప్రదర్శిస్తోందంటూ లోక్సభలోనే తూర్పారపట్టారు రామ్మోహన్నాయుడు. జగన్ సర్కార్ గొప్పగా ప్రచారం చేసుకుంటున్న నవరత్నాలను బూడిద రత్నాలని ఆయన అభివర్ణించారు. 22 మంది ఎంపీలు ఉన్నా వైసీపీ ప్రత్యేక హోదా తీసుకురాలేకపోవడాన్ని తప్పుపట్టారు. జగన్కు 24 గంటలూ భజనం చేయడంలోనూ, బూతులు తిట్టడంలో వైసీపీ నాయకుడు పోటీపడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. రైతులంటే జగన్ ప్రభుత్వానికి అస్సలు గౌరవం లేదని, నిర్లక్ష్యం చేస్తోందని శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో రైతులతో భారీ ర్యాలీ నిర్వహించి సక్సెస్ అయ్యారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు రామ్మోహన్నాయుడు స్పందించే తీరు అందరి చేతా ఔరా అనిపించక మానదు. ఆంధ్రప్రదేశ్లో కోవిడ్ మహమ్మారి నియంత్రణలో ఏపీ సీఎం జగన్ విఫలమయ్యారంటూ రామ్మోహన్నాయుడు లేఖ సంధించారు. కోవిడ్ సమయంలో కొన్ని సంస్థల సహకారంతో శ్రీకాకుళం రిమ్స్లో 50 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు, 50 ఆక్సిజన్ సిలిండర్లు అందజేశారు. శ్రీకాకుళంలో కోవిడ్ హెల్ప్లైన్ ఏర్పాటు చేసి, వైద్యులు, హాస్పిటళ్లు, బెడ్ల సమాచారం బాధితులకు అందుబాటులో ఉండేలా చేయడం ఆయన బాధ్యతగల నాయకుడనిపించుకున్నారు.

# 70 శాతం మంది పాతవారే

విజయవాడ, నవంబర్ 26, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మంత్రి వర్గాన్ని ఎప్పుడు విస్తరిస్తారు? రెండున్నరేళ్ల తర్వాత విస్తరణ ఉంటుందని చెప్పిన జగన్ మూడేళ్లవుతున్నా ఎందుకు విస్తరించలేకపోతున్నారు? రాజకీయంగా ఇబ్బందులు వస్తాయనా? లేక ఎన్నికల సమయంలో సరైన టీం కోసం వెదుకుతున్నారా? అన్న చర్చ పార్టీలో జరుగుతుంది. జగన్ ఎప్పుడు మంత్రి వర్గ విస్తరణ చేస్తారన్నది ఎవరికీ తెలియదు. ఆయన ఎప్పుడనుకుంటే అప్పుడే. ఆయనకు సన్నిహితంగా మెలిగే సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన నేతలు మాత్రం విస్తరణపై ఆరా తీస్తున్నారని తెలిసింది. అధికారంలోకి రాగానే జగన్ తొలుత శాసనసభాపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసిన జగన్ మంత్రి వర్గ విస్తరణ రెండు దఫాలుగా ఉంటుందని చెప్పారు. వచ్చే విస్తరణలో 90 శాతం మంది మంత్రులను మార్చి కొత్తవారికి అవకాశం కల్పిస్తానని చెప్పారు. విస్తరణ విషయం అప్పుడు ఎవరూ అడగలేదు. జగన్ తనంతట తానుగానే నేతల్లో ఆశలు నింపారు. అయితే రెండున్నరేళు దాటిన తర్వాత కూడా విస్తరణ చేపట్టకపోవడం పై కారణాలు మాత్రం అనేక రకాలుగా ప్రచారం జరుగుతుంది. గందరగోళ సమయంలో.... ప్రస్తుతం మూడు రాజధానుల బిల్లులను, సీఆర్డీఏ చట్టాన్ని రద్దు చేశారు. దీనిపై పూర్తి స్థాయి మార్పులతో కొత్త బిల్లులను సభముందకు తేనున్నారు. అది బహుశ వచ్చే సెప్టంబరు మొదటి వారంలో ఉంటుందంటున్నారు. దీనికి తోడు వచ్చే ఏడాది మార్చి, ఏప్రిల్ నెలలో బడ్జెట్ సమావేశాలు కూడా ఉంటాయి. ఇవన్నీ అయిపోయిన తర్వాత మంత్రివర్గ విస్తరణను జగన్ చేపడతారని కొందరు నేతలు చెబుతున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి అవసరం ఉండటంతో మెజారిటీ మంత్రివర్గ సభ్యులు కొనసాగుతారనే చర్చ కూడా ఉంది. వంద శాతం మారుస్తారన్న ప్రచారం ఒట్టిదేనని, అక్కడక్కడా సామాజిక వర్గాల సమీకరణల ప్రకారం కొందరిని మాత్రం మార్చి 70 శాతం మందిని పాతవారినే కొనసాగిస్తారని కొందరు అభిప్రాయపడుతున్నారు. జగన్ పాలనలో పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించాలంటే కొత్తగా చేరే మంత్రులకంటే పాతవారయితేనే బెటర్ అని జగన్ భావిస్తున్నారని తెలిసింది. ప్రతిపక్షాన్ని బలంగా విమర్శిస్తున్న ప్రస్తుత మంత్రులకు మాత్రం ఉద్వాసన ఉండకపోవచ్చంటున్నారు. ఎస్సీ, ఎస్సీ, మైనారిటీ, మహిళా మంత్రుల్లో మార్పులు, చేర్పులు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది

## మొబైల్ దొంగల గుట్టు రట్టు..

### 4 ముఠా గ్యాంగ్‌ల నుంచి 92 సెల్‌ఫోన్లు స్వాధీనం..

హైదరాబాద్, నవంబర్ 26, (న్యూస్ పల్స్)ప్రజల దృష్టి మళ్లించి చాకచక్యంగా సెల్‌ఫోన్లను దొంగలిస్తోన్న నాలుగు ముఠాలను ఈస్ట్, సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం 9 మంది నిందితుల నుంచి 92 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 12 లక్షలకు పైగానే ఉంటుందని, త్వరలోనే సంబంధిత బాధితులకు అందజేస్తామని సీపీ అంజనీకుమార్ తెలిపారు. ఈ మేరకు బషీర్‌బాగ్‌లోని నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయన ఈ నాలుగు ముఠా గ్యాంగ్‌ల వివరాలు వెల్లడించారు. నగరంలోని హఫీజ్‌బాబానగర్‌కు చెందిన మహ్మద్ అలీ, మహ్మద్ ఖాన్, అమీర్ ఖాన్‌లకు గతంలోనే నేరచరిత్ర ఉంది. వీరు గతేడాది జైలు నుంచి విడుదలై ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఆటోలను కిరాయికి తీసుకొని చాక చక్యంగా సెల్‌ఫోన్లు చోరీ చేస్తున్నారు. అమీర్ ఆటో నడుపుతుంటే మిగతా ఇద్దరు ఆటోలో ప్రయాణికులుగా కూర్చుంటారు. ఇతర ప్యాసింజర్స్ ఆటో ఎక్కగానే దృష్టి మళ్లించి సెల్‌ఫోన్లను దొంగిలిస్తారు. ఈ ముఠాపై కంచన్‌బాగ్, డబీర్‌పురా, కాలాపత్తర్, చాదర్‌ఘాట్‌లో రెండు, రాయదుర్గం, మైలార్‌దేవ్‌పల్లిలో రెండు కేసులు, మారేడ్‌పల్లిలో ఒక కేసు నమోదైంది. ఈ ముఠా నుంచి మొత్తం 26 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఇక మైలార్‌దేవ్‌పల్లికి చెందిన మహ్మద్ మెహసిన్ కూడా 2013 నుంచి వివిధ నేరాల్లో నిందితుడిగా ఉన్నాడు. గతేడాది ఫలక్‌నుమా పోలీసులు అతనిపై పీడీయాక్ట్ ప్రయోగించారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జైలు నుంచి బయటకు వచ్చిన మెహసిన్ చాంద్రాయణగుట్టకు చెందిన మహ్మద్ మూసతో కలిసి సెల్‌ఫోన్లు, రద్దీ ప్రాంతాల్లో జేబు దొంగతనాలకు పాల్పడ్డాడు. వీరిపై చాంద్రాయణగుట్టలో మూడు కేసులు నమోదు కాగా, మీర్‌చౌక్, చార్మినార్, సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఒక్కో కేసు నమోదైంది. ఈ ముఠాలోని నిందితుల నుంచి మొత్తం 14 ఫోన్లు రికవరీ చేశారు. సంతోష్‌నగర్‌కు మహ్మద్ అబ్దుల్ హాజీ, మహ్మద్ రఫీక్ ఫ్రెండ్స్. వీరు చెడు అలవాట్లకు బానిసై ఖర్చుల కోసం దొంగతనాలు చేయడం మొదలుపెట్టారు. రాత్రి వేళల్లో ఇళ్లలోకి ప్రవేశించి సెల్‌ఫోన్లు తస్కరిస్తున్నారు. ఈ ముఠాపై డబీర్‌పురా, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో రెండు దొంగతనం కేసులు నమోదయ్యాయి. కాగా పోలీసులు వీరి నుంచి 28 సెల్‌ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పహాడీషరీఫ్‌కు చెందిన మహ్మద్ మన్సూర్, దస్తగిరిలకు గతంలో నేర చరిత్ర ఉంది. 2021లో మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు వీరిని అరెస్ట్ చేసి జైలుకు కూడా పంపించారు. బయటకు వచ్చిన తర్వాత ఆటోను అద్దెకు తీసుకొని ప్రయాణికుల సెల్‌ఫోన్లు అపహరిస్తున్నారు. వీరిద్దరిని అరెస్ట్ చేసి 24 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సీపీ తెలిపారు.

# ఆ ముగ్గురు.. ఇప్పుడెందుకిలా...

విజయవాడ, నవంబర్ 26, (న్యూస్ పల్స్)ఎన్టీఆర్‌కు వెన్నుపోటు? ఎన్నేళ్లు గడిచిన టీడీపీ అధినేత చంద్రబాబుని వదలని ఒక మచ్చ. ఆయన ప్రత్యర్థులంతా వెన్నుపోటు వెన్నుపోటు అంటూ ఎప్పుడు కామెంట్ చేస్తూనే ఉంటారు. రాజకీయంగా చంద్రబాబుని ఎదుర్కోవడానికి ప్రత్యర్థులకు అదొక అస్త్రమనే చెప్పాలి. అప్పటిలో కాంగ్రెస్‌కు, ఇప్పుడు వైసీపీకి ఇదే అస్త్రం. అవును ఎన్టీఆర్‌కు వెన్నుపోటు అనేది బాబుని జీవితాంతం వెంటాడే మచ్చ. అయితే దీని వెనుక కారణాలు మాత్రం పూర్తిగా ఎవరికీ తెలియదనే చెప్పొచ్చు. అప్పటిలో ఉన్న వారికి తెలుసుగానీ, ఇప్పుడు ఉన్నవారికి అంతగా తెలియదు. ప్రత్యర్థులు వెన్నుపోటు అంటే? అమ్మో చంద్రబాబు? ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారా అని ప్రస్తుతం ఉన్న జనరేషన్ భావించే అవకాశాలు ఉన్నాయి. అయితే దీనికి చంద్రబాబు గానీ, టీడీపీ నేతలు గానీ ఎప్పటికప్పుడు క్లారిటీ ఇస్తూనే ఉంటారు. అప్పటిలో టీడీపీని ఒక దుష్ట శక్తి ఎన్టీఆర్‌ని గ్రిప్‌లో పెట్టుకుని, పార్టీని చేతులోకి తీసుకుని నాశనం చేస్తుంటే? చంద్రబాబు, టీడీపీ నేతలు తిరగబడి పార్టీని కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్‌ని గద్దె దించి చంద్రబాబు సీఎం అయ్యారని చెబుతారు. ఇక టీడీపీని చేతులో పెట్టుకోవాలని చూసిన దుష్టశక్తి ఎవరో కూడా అందరికీ తెలుసని టీడీపీ నేతలు చెబుతారు. అయితే ఆ తర్వాత ఎన్టీఆర్ మానసికంగా క్రుంగిపోవడం, గుండెపోటుతో మరణించడం జరిగాయి. దీంతో చంద్రబాబుపై ప్రత్యర్థులు దాన్ని అడ్డం పెట్టుకుని దాడి ఎక్కువగా చేశారు. ఇదంతా 1996లో జరిగింది. సరే చంద్రబాబు టీడీపీని హ్యాండ్ ఓవర్ చేసుకున్నారు.. ఒకవేళ ఆయన ఎన్టీఆర్‌కే అన్యాయం చేశారు? పార్టీని దుర్మార్గంగా లాక్కున్నారంటే? ఆ వెంటనే జరిగిన 1999 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోవాలి? చంద్రబాబు మళ్ళీ సీఎం కాకూడదు. కానీ టీడీపీ గెలిచింది? చంద్రబాబు సీఎం అయ్యారు. ఇక ఆ తర్వాతైన చంద్రబాబు

రాజకీయంగా ఎదగకూడదు? కానీ ఇప్పటికీ టీడీపీ స్ట్రాంగ్‌గా ఉందంటే దానికి కారణం చంద్రబాబు. మరి ఇంత జరిగినా కొందరు నేతలు ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారని మాట్లాడుతున్నారు. విడ్డూరం ఏంటంటే.. ఎన్టీఆర్ వెన్నుపోటు ఎపిసోడ్ తర్వాత? చంద్రబాబు సమక్షంలో టీడీపీలోకి వచ్చి.. ఆ పార్టీ తరుపున గెలిచిన నేతలు? మళ్ళీ టీడీపీని వీడి వైసీపీలోకి వెళ్ళిన కొడాలి నాని, వల్లభనేని వంశీ లాంటి వారు బాబు? ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారని, పార్టీని లాక్కున్నారని మాట్లాడటం కరెక్ట్‌గా లేదనే చెప్పాలి. రోజా కూడా చంద్రబాబుతో కలిసి పనిచేశారు. ఆ తర్వాత వైసీపీలో చేరారు? ఆమె కూడా అదేవిధంగా మాట్లాడుతున్నారు. అంటే ఈ ముగ్గురుకు టీడీపీలో చేరేప్పుడు చంద్రబాబు? ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారని తెలియదా? వేరే పార్టీలోకి వచ్చాకే తెలిసిందా? అంటే ఇదంతా రాజకీయమని అర్థమవుతుంది.

# రాయలసీమకు మళ్లీ వానగండం



తిరుపతి, నవంబర్ 26, (న్యూస్ పల్స్)ఇటీవల కురిసిన భారీ వర్షాల నుంచి తేరుకోక ముందే తిరుపతి నగరాన్ని మరోసారి భారీ వర్షం ముంచెత్తింది. భారీ వర్షంతో నగరం మరోసారి చెరువును తలపించింది. రాత్రి 9 గంటల నుంచి అరగంట పాటు కుండపోతగా వర్షం కురవడంతో తిరుపతి నగరంలో వీధులు, ప్రధాన రహదారులు జలమయ అయ్యాయి. నగరంలో లక్ష్మీపురం కూడలి, మధురా నగర్ ప్రాంతాల్లో ఎక్కువగా వర్షపు నీరు చేరింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం రావడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తిరుపతి బస్టాండ్, రైల్వే స్టేషన్ల వద్ద శ్రీవారి దర్శనానికి వచ్చిన యాత్రికులు ఊహించని భారీ వర్షంతో ఇబ్బందులు పడ్డారు. అల్పపీడన ప్రభావంతో చిత్తూరు జిల్లాలో ఇవాళ్టి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావాణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. కానీ, ఒకరోజు ముందుగానే తిరుపతిని భారీ వర్షం ముంచెత్తింది. గతంలో కురిసిన భారీ వర్షాల నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తిరుపతి వాసులు ఒక్కసారిగా పెద్ద వర్షం కురవడంతో మరోసారి ఆందోళనకు గురయ్యారు. రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఉపరితల ఆవర్తనం, అల్పపీడనం ప్రభావంతో మరో మూడురోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక తీరముకు దగ్గర్లో సగటు సముద్ర మట్టానికి 3 .1 కిలోమీటర్లు ఎత్తులో విస్తరించిఉంది. ఉపరితల ఆవర్తనానికి అనుబంధంగా ఉపరితల ద్రోణి నైరుతి బంగాళాఖాతం నుంచి ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది. దీంతో దక్షిణ అండమాన్ సముద్రంలో నవంబర్ 29 తేదీనాటికి మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.

# కాసులు కురిపిస్తున్న డ్రాగన్ ఫ్రూట్



నల్గొండ, నవంబర్ 26, (న్యూస్ పల్స్)డ్రాగన్ ఫ్రూట్ సాగుపై జిల్లా రైతాంగం దృష్టి సారించింది. గతంలో ఈ ప్రాంతానికి పరిచయం లేని ఈ తోటలు జిల్లా నలుమూలలా విస్తరిస్తున్నాయి. భువనగిరి, చౌటుప్పల్, మోటకొండూరు, రామన్నపేట, మోత్కూరు దాదాపు20 ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్నారు. ఇప్పటికే తొలి పంట తీసిన రైతులు మంచి ఫలితాలు పొందినట్టు చెప్తున్నారు. దీనికి నీటి వినియోగం కూడా చాలా తక్కువ. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త పంటలు, పండ్ల తోటలు విస్తరిస్తున్నాయి. వినియోగదారుల ఆసక్తి, మార్కెట్‌లో డిమాండ్ కొద్దీ పలువురు రైతులు విదేశీ ఫలాలను పండిస్తున్నారు. బ్రహ్మజెముడు పండ్లను పోలి ఉండే డ్రాగన్ ఫ్రూట్ సాగు ఐదారేండ్లుగా పెరుగుతున్నది. పై భాగం ఎర్రగా, లోపల గుజ్జు తెలుపు, గులాబీ, పసుపు రంగులో ఉంటుంది. చైనా, వియత్నాం, ఆమెరికా దేశాల్లో మాత్రమే పండే ఈ పంట ప్రస్తుతం మనదేశంలో విస్తరిస్తున్నది. ఎకరానికి రూ.5 నుంచి 7లక్షల పెట్టుబడి వస్తుంది. మొక్కకు రూ.40,ఎకరానికి 2 వేల మొక్కలు నాటుకోవచ్చు. మొక్కలు ఎదిగేందుకు 600 పోల్స్, కాంక్రీట్ రింగులు వేయాల్సి ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్ సాగులో రసాయన ఎరువుల వినియోగం ఉండదు. సేంద్రియ ఎరువులతోనే సాగు చేస్తారు. వేప పిండి, పశువుల పేడ వేసి మొక్కను నాటుతారు. చెట్ల మొదలులో గడ్డి పెరుగకుండా వరిపొట్టును పోస్తారు. నాటిన మొక్కకు నెలకోసారి డీకంపోజర్‌ను డ్రిప్ ద్వారా అందిస్తారు. ఒక్కో మొక్కను 10చీ8 అడుగుల వెడల్పులో నాటుతారు. సిమెంట్ పోల్ 7 అడుగుల ఎత్తులో ఉండాలి. ఆధారం లేకుండా చెట్టు పెరగదు కాబట్టి సపోర్టుగా సిమెంట్ పోల్స్‌వేసి, వాటిపై సిమెంట్ కాంక్రీట్ రింగులు వేయాలి. సుమారు 12 నెలల తరువాత దిగుబడి వస్తుంది. ఆర్గానిక్‌కు అనుకూలమైన పంట కావడంతో చీడ పీడలు తక్కువ. పశువుల ఎరువులు, జీవామృతం, డీకంపోజ్‌డ్ బ్యాక్టీరియాను మార్చి వాడుకుంటే దిగుబడి పెరుగుతుంది. మొక్క పెరుగుతున్నా కొద్దీ పిల్ల కొమ్మలను తొలగించాలి. 45.4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతను తట్టుకుంటుంది. వేసవిలో ప్రతి మొక్కకు 20 లీటర్ల నీటిని అందించాలిభువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన రైతు బోయినపల్లి గోపాల్‌రెడ్డి 3 ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ పండిస్తున్నారు. తాజాగా రెండో పంటను మార్కెట్‌కు తరలించాడు. మోటకొండూర్ మండలం చాడ గ్రామానికి చెందిన రైతు లక్ష్మీనరసింహారెడ్డి 5 ఎకరాలు, రామన్నపేట మండలంలోని ఎన్నారం రైతు నల్ల అంజిరెడ్డి 2 ఎకరాలు, ఉట్నూరుకు చెందిన పానుగంటి పూలమ్మ ఎకరం, వలిగొండకు చెందిన గూడురు అంజిరెడ్డి 2 ఎకరాలు, మోత్కూరుకు చెందిన లింగపల్లి జ్యోతి ఎకరం, మోటకొండూర్ మండలంలోని దుర్శగానిపల్లికి చెందిన కొత్తపల్లి లక్ష్మీనరసింహ ఎకరం, మోత్కూరు మండలం కొండగడపకు చెందిన ఆడప చంద్రమౌళి ఎకరం, అడ్డగూడూరుకు చెందిన రైతు తుప్పతి గిరి అర ఎకరం, చౌటుప్పల్ మండలం మల్కాపురం రైతు జింకల కృష్ణ ఎకరంలో డ్రాగన్ ఫ్రూట్ సాగు చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలో మా బంధువు డ్రాగన్ ఫ్రూట్ సాగు చేసి మంచి ఆదాయం పొందాడు. మొదట ఎకరంలో వేసిన ఆయన ప్రస్తుతం 20 ఎకరాల వరకు పెంచాడు. తోటను చూసిన తర్వాత నేను కూడా సాగు చేయాలని అనుకున్నా. 5 ఎకరాల్లో జనవరి నెలలో తోట పెట్టించాను. డ్రిప్ ఇరిగేషన్, చుట్టూ పెన్సింగ్‌తో కలిపి ఎకరానికి రూ.7 లక్షల వరకు ఖర్చు వచ్చింది. పస్తుతం మొదటి పంటగా 5 ఎకరాల్లో 50 కిలోల వరకు పంట వచ్చింది. రెండు మూడు నెలల్లో టన్ను వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉంది.

## తగ్గిన వరద పోటు..తీరని కష్టాలు

తిరుపతి నవంబర్ 26, (న్యూస్ పల్స్)చంద్రగిరి నియోజకవర్గం పేరూరు,అన్న మయ్య నగర్ కాలనీవాసులు వర్షపు నీరు కారణంగా ఇబ్బంది పడుతున్నా రు. ఎవరు మమ్మల్ని పట్టించుకోలేదని ఏరియా వాసులు తెలిపారు. అధికారు లు కానీ వాలంటీర్ కానీ మమ్మల్ని పట్టించుకోలేదు. ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులు సగం మందికి అందాయి ఇంకా చాలామందికి అంద లేదు. తాగడానికి కూడా మంచినీరు దొరకడం లేదు..అధికారులు ఇకనైనా స్పందించాలి.. మీడియా వారి ద్వారా అధికారులు స్పందించి కాలనీ వాసుల ఇబ్బందులు తీర్చాలి అని కాలనీవాసులు వాపోతున్నారు.

## మడకశిరలో భూగర్భజలం

అనంతపురం, నవంబర్ 26, (న్యూస్ పల్స్)నాడు చుక్క నీటి కోసం కోటి తిప్పలు పడుతుండగా, నేడు ఎండిపోయిన బోరు బావిల్లో భూగర్భ జలం పొందిపొర్లుతోంది. అనంతపురం జిల్లా మడకశిర మండలం నీలకంఠపురంలో బోరు బావి నుండి భూగర్భ జలం పైకి వస్తోంది. గతంలో 900 అడుగులు బోరు వేసిన చుక్కనీరు పడని ఇదే బోరుబావిలో నీరు పొంగిపొర్లుతోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అడుగంటిన భూగర్భ జలాలు మెరుగు పడ్డాయి. అయితే తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి భూగర్భజలం చూడలేదు అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు మాజీ మంత్రి రఘువీరారెడ్డి. మడకశిర పంచాయతీలో తాగునీటి కోసం ఎన్నో బోర్లు వేయించానని ఆయన గుర్తు చేశారు. మరో ఐదేళ్లు భూగర్భ జలాలకు ఢోకా లేదంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. మడకశిర మండలం దాసప్ప పాలెంలో ఓ రైతు పొలంలో ఎండిపోయిన బోరు బావి నుండి కేసింగ్ పైపు నుండి భూగర్భ జలం పొంగిపొర్లడం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు ఈ మధ్య కాలంలో చాలా జరుగుతున్నాయి. వందలాది ఫీట్ల లోతులో ఉన్న నీరు పైరా రావడం అందరిని ఆశ్చర్యం కలిగించేలా చేస్తున్నాయి.

# కోవిడ్ మృతుల కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కోసం ఎదురు చూపులు

నంద్యాల నవంబర్ 26, (న్యూస్ పల్స్)కోవిడ్ తో మరణించిన వారి కుటుంబ సభ్యులు పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు . కోవిడ్ తో మరణించిన వారి కుటుంబాలకు 50 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని ఏపి ఆరోగ్య శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. విపత్తు నిర్వహణ నిధి నుంచి చెల్లించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు . డిఆర్ వో పరివేక్షణ తో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశారు. అధికారులు ధరఖాస్తు ఫారం లో తెలియజేసిన పత్రాలు, ఆశ వర్కర్, ఏయన్ యమ్. మెడికల్ ఆఫీసర్ సంతకాలతో కూడిన పత్రాలను అలాగే డాక్టర్ ఇచ్చిన కోవిడ్ పాజిటివ్ రిపోర్టు మరణ ధృవీకరణ, ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్ బాధితుల బ్యాంక్ అకౌంట్ అధార్ కార్డు జిరాక్స్ కాపీలు జత చేసి ప్రత్యేక సెల్ లో ఇవ్వడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలు ధరఖాస్తు ఇచ్చిన రోజు నుంచి రెండు వారాల లోపు నగదును బాధిత కుటుంబాలకు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసినా ఇంతవరకు అటువంటివి జరగ లేదని బాధితులు వాపోతున్నారు. నవంబర్ 4 వ తేదీనుంచి కరోనా బాధితుల నుంచి దరఖాస్తులను తీసుకుంటున్ఆనరు. కర్నూలు జిల్లా లో అధికారులు లెక్కల ప్రకారం 26-11-2021 తేదీ నాటికి 850. మంది దాకా చనిపోయారని లెక్కలు చెబుతున్నాయి. కోవిడ్ ప్రత్యేక సెల్ లో ధరఖాస్తులు దాదాపు 1621 దాకా వచ్చాయని అధికారులు చెబుతున్నారు. ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ప్రతి రోజూ వచ్చు ధరఖాస్తులను డి యమ్ హెచ్ ఓ. కార్యాలయం యందు పరిశీలనకు పంపు తున్నామని అన్నారు. డి యమ్ హెచ్ ఓ కార్యాలయం లో పరిశీలన అనంతరం లబ్ధిదారులకు సెల్ పోన్ కు మెసేజ్ వస్తుంది అని చెప్పుతున్నారని అన్నారు. మూడు వారాలు అయినా ఇంతవరకు ఎలాంటి మెసేజ్ లు రాలేదని పలువురు బాధిత కుటుంబాల వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కరోనా కుటుంబాలకు ఆర్థిక సాయం తొందరగా అందించాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

## టమోటాలను చౌక ధరల దుకాణాల ద్వారా సబ్సిడీ కి పంపిణీ చేయాలి

### సీపీఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్

నంద్యాల టమోటా ధరలు తమిళనాడులో తగ్గించిన విధంగా మన రాష్ట్రంలో కూడా చౌక ధరల దుకాణాల ద్వారా సబ్సిడీ తో పంపిణీ చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ డిమాండ్ చేశారు. పెట్రోల్ డీజిల్ ధరలను దాటిన టమోటా ధరలను అదుపు చేయలేని రాష్ట్ర ప్రభుత్వం అని విమర్శించారు. టమోటాలు కేజీ 120 రూపాయలు దాటినవి సామాన్య మధ్యతరగతి పేద ప్రజలు కొని తినలేక అనేక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని తెలిపారు. టమోటా ధరలు తగ్గేవరకు తమిళనాడులో ఏ రకంగా సబ్సిడీ ధరలకే టమోటా విక్రయిస్తున్నారో అదే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం రైతు మార్కెట్లలో కాని చౌక దుకాణాల ద్వారా కాని తక్కువ ధరలకు టమోటా విక్రయించి పేద మధ్య తరగతి ప్రజలను ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## నాదెండ్ల కు ఘన స్వాగతం

నెల్లూరు నవంబర్ 26, (న్యూస్ పల్స్)జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ నెల్లూరు వచ్చారు. చిత్తూరు జిల్లా పర్యటన అనంతరం నాయుడుపేట మీదుగా రోడ్డు మార్గాన జాతీయ రహదారిలోని మెడికవర్ ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. జనసేన పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. కోవూరు వద్ద రాజుపాలెం వెళ్లి అమరావతి రైతుల పాదయాత్రకు సంఘీభావం తెలుపుతారు. వారితో పాటు సాలుచింతల వరకు పాదయాత్రలో పాల్గొంటారు. భగత్సింగ్ కాలనీ వద్ద వరద ప్రవాహంతో కొట్టుకుపోయిన రోడ్డును, భగత్సింగ్ కాలనీలోని వరద ముంపు ప్రాంతాలను పరిశీలించనున్నారు. అనంతరం బాధితులతో మాట్లాడతారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు జీఎస్ఆర్ కల్యాణ మండపంలో వరదతో నష్టపోయిన 200 మంది బాధితులకు నిత్యావసర సరకులు పంపిణీ చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# నంద్యాల పురపాలక సంఘాన్ని అభివృద్ధి వైపు నడిపిద్దాం

## నంద్యాల పురపాలక సంఘ చైర్మన్ షేక్ మాబున్నీషా

నంద్యాల నవంబర్ 26 ( విభారె) నంద్యాల పురపాలక సంఘాన్ని అభివృద్ధి వైపు నడిపిద్దాం అని నంద్యాల పురపాలక సంఘ చైర్మన్ షేక్ మాబున్నిషా అన్నారుశుక్రవారం నంద్యాల మునిసిపల్ కౌన్సిల్ సమీక్ష సమావేశ భవనంలో నంద్యాల పురపాలక సంఘ చైర్మన్. షేక్ మాబున్నిషా.నంద్యాల పురపాలక సంఘ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి నాగ వెంకట శ్రీధర్. పాంషావలి .లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.సమీక్షా సమావేశంలో పురపాలక సంఘం కమిషనర్ వెంకట కృష్ణ . ఇంజనీర్లు విజయ భారతి రెడ్డి. మధు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మున్సిపల్ కోఆప్షన్ మెంబర్లు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. నంద్యాల పురపాలక సంఘ చైర్మన్ షేక్ మాబునిషా మాట్లాడుతూ నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈషాక్ భాషా గారికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి నందుకు గాను నంద్యాల కౌన్సిల్ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపింది. నంద్యాల పట్టణంలో చిన్నపాటి వర్షాలకు పొంగిపొరలే శ్యాం కాలువ ను శ్యామ్ నగర్ లోని ప్రజలు పట్టణంలోని కి రావాలంటే చాలా ఇబ్బంది పడేవారని ఇది గమనించిన మన గౌరవ శాసనసభ్యులు ప్రభుత్వానికి తెలుగు పెండింగ్లో ఉన్నటువంటి శ్యామ్ కాలవ బిడ్జి ని త్వరితగతిన పూర్తి చేసినందులకు నంద్యాల పురపాలక సంఘ కౌన్సిల్ వారందరి తరుపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని అన్నారు. ఈరోజు జరిగిన సమావేశంఅజండా లో అన్నిటికీ ఆమోదముద్ర వేయడం జరిగింది అన్నారు. ఈరోజు జరిగిన సమావేశంలో కొంతమంది కౌన్సిలర్లు . జై నాభి. అబ్దుల్ మజీద్ .వెంకటలక్ష్మి శ్యామ్ సుందర్ లాల్. కో ఆప్షన్ మెంబర్. సుబ్రమణ్యం. తదితరులు మాట్లాడుతూ మన నంద్యాల పట్టణంలో .పట్టణంలో మురుగు కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో డెంగ్యూ .కోవిడ్ వ్యాధులు ప్రబలుతూనే ఉన్నాయి వీటి పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా కొంత మంది కౌన్సిలర్లు మాట్లాడుతూ నంద్యాల పురపాలక సంఘం లో పారిశుద్ధ్య కార్మికులను ఇంకా అధిక సంఖ్యలో ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణంలో ఉదయం .సాయంకాల.సమయంలో ఫాగింగ్ చేయించాలని కోరినారు. నంద్యాల పట్టణంలో కొన్ని వార్డుల్లో రెండు రోజులకు ఒకసారి త్రాగు నీటిని వదులుతున్నారు అని అలా కాకుండా ప్రతిరోజు త్రాగునీటిని రాత్రి పూట కాకుండా పగటి పూట నేత్రాగు నీటిని వదలాలి అన్నారు 27 వ వార్డు లో ఉన్న పాఠశాలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయించాలని పాఠశాలకు ప్రహరీ గోడను ఎత్తు పెంచి నిర్మించాలని పాఠశాలలో తాగునీటి కొరత ఉన్నది ఇందులో దగ్గరగా ఉన్న బోరుకు మోటార్ ను బిగించి పాఠశాలకు నీటి సరఫరా ఏర్పాటు చేయాలని. మా వార్డులో 16. నిలిచిపోయాయి వాడిని పరిశీలించాలని. 12వ వార్డు లో మెటల్ రోడ్లు ఉన్నాయని. లాలీ కాలువలు కూడా ఏర్పాటు చేయించాలని పారిశుద్ధ్య సిబ్బంది చే రోడ్లను శుభ్రం చేయించాలని వార్డులో కోతుల బెడద. కుక్కల బెడద ఎక్కువగా ఉన్నది వాటిపై కూడా దృష్టి సారించాలని. 27వ వార్డులో వీధి దీపాలు సరిగ్గా వెలుగడం లేదు వాటిని సరి చేయించాలని కౌన్సిలర్ లు కోరినారు. అదేవిధంగా సంబందిత అధికారుల తో మాట్లాడి వీలైనంత త్వరలో పరిష్కారం చేస్తామని ఆమె అన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగము అమలు పరుచుకుంటూ మన దేశాన్ని అభివృద్ధి దిశలో నడిపించు కుందాం



నంద్యాల నవంబర్ 26 ( విభారె) :-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగము అమలు పరుచుకుంటూ మన దేశాన్ని అభివృద్ధి దిశలో నడిపించు కుందామని నంద్యాల ఇంచార్జ్ ఆర్ డి ఓ మల్లికార్జునుడు అన్నారు.శుక్రవారం నంద్యాల సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో నంద్యాల ఇంచార్జ్ ఆర్ డి ఓ మల్లికార్జునుడు. డి వై ఎస్ ఓ అల్లిపిరా. డీఐ రవీంద్ర పాల్ తాసిల్దార్ వెంకటేశ్వర్లు. కొలిమిగుండ్ల తహసీల్దార్ షేక్ మొహిద్దీన్ . డిప్యూటీ తహసీల్దార్ లతో కలిసి రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాలతో ఘనంగా నివాళులు

## నంద్యాల ఇంచార్జ్ ఆర్ డి ఓ మల్లికార్జునుడు

అర్పించినారు. అనంతరం నంద్యాల ఇంచార్జ్ ఆర్ డి ఓ మల్లికార్జునుడు మాట్లాడుతూ మన భారతదేశంలో ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ గారు రూపొందించిన రాజ్యాంగము వలనే ఇలా ఉన్నామని అన్నారు. 1947 ఆగస్టు 15వ తారీఖున స్వాతంత్రం వచ్చినదని అప్పుడు రాజ్యాంగ నిర్మాణం కొరకు కమిటీ వేయడం జరిగిందని ఆ కమిటీకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని కమిటీ కర్తగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కమిటీ 1949 సంవత్సరం జనవరి 26వ తారీఖున రాజ్యాంగాన్ని సమర్పించింది అని ఆ రాజ్యాంగం 1950వ సంవత్సరం జనవరి 26 వ తారీఖు నుండి అమలుపరచుచున్నామన్నారు. ఆ రోజు నుండి మన పౌరులందరికీ స్వేచ్ఛ లభించింది అని ఆ రోజు నుండి మనమందరమూ స్వేచ్ఛగా స్వతంత్రముగా జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. మన రాజ్యాంగం లిఖిత పూర్వకమైన రాజ్యాంగ మని ఈ రాజ్యాంగము యొక్క నియమ నిబంధనలతో మనము పరిపాలన కొనసాగించుకొనుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కు ఘన నివాళులు.



కౌతాళం నవంబర్ 26 ( విభారె) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్ఐ మన్మథ విజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డాక్టర్ అంబేద్కర్

అడుగుజాడల్లో నడవాలని కోరారు. అందరికీ సమానమైన హక్కులు కల్పించే లా చట్టం రూపొందించి బడుగు బలహీన వర్గాలకు కోసం భారత రాజ్యాంగ సవరణ చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం పోలీసులు జయరాం, సాయి వలి, సిబ్బంది అంబేద్కర్ కు పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

# మెడికల్ కాలేజీని మేము ఏనాడూ వ్యతిరేకించడం లేదు



నంద్యాల నవంబర్ 26 ( విభారె) :-నంద్యాల పట్టణంలో ఉన్న వ్యవసాయ ప్రాంతీయ పరిశోధన స్థానం 105 సంవత్సరాల చరిత్ర కలిగి ఉందని సరికొత్త వంగడాలు సృష్టించి దేశంలోనే పేరెన్నికగన్న రాష్ట్రంలోనే అతిపెద్ద సంస్థ అని, ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు నంద్యాలకు సంపాదించిపెట్టిన చరిత్ర ఉందని అటువంటి ప్రాంతీయ పరిశోధన స్థానం ను నాశనం చేసి మెడికల్ కళాశాల నిర్మించాలని అనుకోవడం సరైనది కాదని సిఐటియు అధ్యక్ష ,కార్యదర్శులు లక్ష్మణ్ ,కే మహమ్మద్ గౌస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ ఏ ఆర్ యస్ ను కాపాడుకోవడం కోసం 120 రోజులపాటు కార్మికులు, ఉద్యోగులు, రైతులు కలిసి సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసినారని, ఈ ఉద్యమాలకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వడం జరిగిందని . అయితే నంద్యాల ఎమ్మెల్యే, ఎంపీలు మాత్రం ధనార్జనే ధ్యేయంగా లాభాపేక్ష కోసం చూసి పట్టువిడవకుండా ఆర్ ఏ ఆర్ ఎస్ లోనే మెడికల్ కళాశాల నిర్మించాలని అనుకోవడం దుర్మార్గమని, నంద్యాల

## ఆర్ ఏ ఆర్ యస్ భూములను నాశనం చేయవద్దు సిఐటియు

చుట్టుపక్కల భీమవరం చాపిరేవుల గ్రామాలకు వెళ్లే దారులలో 70 ఎకరాల ప్రభుత్వ స్థలాలు ఉన్నాయన్నారు. అధికారులు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లో మెడికల్ కాలేజీ నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే అవకాశం లేని చోట భూములు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని కానీ నంద్యాల ఎమ్మెల్యే ఎంపీ లు మాత్రం ఆర్ ఏ ఆర్ ఎస్ ను నాశనం చేయాలని కంకణం కట్టుకున్నారని అన్నారు. ప్రభుత్వం దగ్గర నిధుల సాధన కోసం పోరాటం చేయడం లేదని అన్నారు. ప్రభుత్వ నిధుల సాధన కోసం అన్ని పార్టీలు ప్రజా సంఘాలు కలిసి పోరాటం చేద్దామని అని చెప్పినా ఆ ప్రయత్నం చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలను కార్మికులను ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయకుండా నిందలు వేయకుండా నంద్యాల ప్రజలకు రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలని అన్నారు. అసెంబ్లీ లో మాట్లాడటం దుర్మార్గమని నంద్యాల ప్రజల పైన ప్రేమ ఉన్నట్లు నటించడం సరైంది కాదని నిజంగా నంద్యాల ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి ఉంటే రైతుల పైన ప్రేమ ఉంటే మెడికల్ కాలేజీ ఆర్ ఏ ఆర్ ఎస్ లో కాకుండా ప్రభుత్వ భూముల్లో లేదా ప్రైవేటు భూములు కొనుగోలు చేసేందుకు శ్రద్ధ చూపాలని కోరారు

# ప్రపంచంలో మన దేశ రాజ్యాంగం గొప్పది

## డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి ఎమ్మార్పీఎస్ సాల్మన్రాజ్ రాజబాబు

కౌతాళం నవంబర్ 26 ( విభారె) ప్రపంచంలో మన భారత రాజ్యాంగం గొప్పది అని దళిత నాయకులు సల్మాన్ రాజు అన్నారు వారు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కౌతాళం మండలం లోని యం ఆర్ పి యస్ మండల అధ్యక్షులు రాజా బాబు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం కు పూలమాల వేసి నివాళులు అర్పించారు వారు మాట్లాడుతూ 1969 నవంబర్ 26 నా రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షులు బాబాసాహెబ్ అంబేద్కర్ రాజాయుగ పరిషత్ కు అందచేసి ఆమోదం పొందిన రోజు ఈ రోజు అని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారు అనేక దేశాలు తిరిగి దాదాపు 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజులు కష్టపడి రాసిన రాజ్యాంగం అని బడుగు బలహీన వర్గాల కోసం అనేక చట్ట సవరణ లు చేసి రాసిన రాజ్యాంగం గొప్పది అని భారతదేశంలో అందరు సమానమైన హక్కులు విధులు స్త్రీ లకు పురుషుల లకు తెచ్చిన అనేక చట్టం బడుగు బలహీన వర్గాల కోసం భారత రాజ్యాంగ సవరణ



చేసిన మహనుబావుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడాడు విద్యా, వైద్య, రాజకీయ, చిన్న దాని నుండి పెద్ద దాని వరకు బడుగు బలహీన వర్గాల ఎదుగుదల కోసం రాసిన రాజ్యాంగం గొప్పదని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టి యన్ యస్ యఫ్ నాయకులు శ్రీరాములు, మద్రగౌడు, యం యస్ యఫ్ మండల అధ్యక్షులు బుడుదొడ్డి,లక్ష్మన్న, దేవకుమార్, మహేష్, చిదానంద,నాగేష్ ,యల్లప్ప,వెంకీ,మంజు,శివరాజు, పాల్గొన్నారు.

# పూజా హెగ్డే టేస్ట్ ఇంత చీప్ నా..?

సినీ ప్రముఖులు సినిమాలతోనే కాకుండా బ్రాండ్ ఎండార్స్మెంట్ ద్వారా కూడా సంపాదిస్తారనే సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో ప్రచారం ఊపందుకున్న నేపథ్యంలో.. ఇటీవల పలువురు హీరోయిన్లు హీరోలు ఆల్కహాల్ బ్రాండ్స్ ని కూడా ప్రమోట్ చేస్తున్నారు. వీరిలో స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే కూడా ఉంది.



గతంలో పూజాహెగ్డే లిక్కర్ ని ప్రమోట్ చేస్తూ ఇంస్టాగ్రామ్ లో పలు పోస్టులు పెట్టింది. తన తండ్రి చేతిలో పెగ్ గ్లాస్ పట్టుకొని ఉంటే.. పక్కనే ఉండి స్టఫ్ రెడీ చేసి పెట్టింది. ఇప్పుడు లేటెస్టుగా 'రెడ్ అండ్ జింజర్ ఛాలెంజ్' అంటూ బుట్టబొమ్మ మరోసారి పెగ్గు కలిపింది.. చిందులు కూడా వేసింది. జానీ వాకర్ రెడ్ లేబుల్ బ్రాండ్ ప్రమోషన్స్ లో భాగంగా పూజా గ్లాస్ లో మందు - ఐస్ క్యూబ్స్ వేసి పెగ్ సెట్ చేసింది.పూజా డ్యాన్స్ చేయడమే కాకుండా హుక్ స్టెప్పులతో ఓ వీడియోను షేర్ చేయమని ఓ చాలెంజ్ విసిరింది. ఇది కేవలం 25 ఏళ్లు నిండిన వారికే అని.. బాధ్యతాయుతంగా డ్రింక్ చేయాలని హ్యాష్ టాగ్ ని జత చేసింది. ఈ చాలెంజ్ లో పాల్గొంటే విన్నర్స్ కు మ్యూజిక్ కన్సర్ట్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని.. త్వరలోనే విన్నర్స్ ని ప్రకటిస్తారని తెలిపింది. జానీ వాకర్ కోసం పూజా హెగ్డే వేసిన హుక్ స్టెప్పులు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.అయితే పూజా హెగ్డే ఇందులో జానీ వాకర్ లో చీప్ బ్రాండ్ అయిన రెడ్ లేబుల్ ను కలుపుతూ కనిపించడంతో.. బుట్టబొమ్మది ఇంత చీప్ టేస్టా అని నెటిజన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. అలానే సామాజిక బాధ్యత కలిగిన సెలబ్రిటీగా పుజా ఇలా మద్యాన్ని ప్రోత్సహించే ప్రకటనల్లో నటించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మద్యపానం హానికరం అని తెలిసి కూడా ప్రజల ఆరోగ్యాలను పాటు చేసుకోమనే విధంగా ప్రమోట్ చేయడంపై నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు. మరికొందరు మాత్రం మద్యాన్ని నిషేధించలేదు కదా.. పెయిడ్ ప్రమోషన్స్ చేస్తే తప్పేంటని మద్దతుగా నిలుస్తున్నారు.కాగా ఇటీవలే 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న పూజా హెగ్డే.. 'రాధే శ్యామ్' 'ఆచార్య' వంటి తెలుగు సినిమాలలో నటిస్తోంది. తమిళ్ లో 'బీస్ట్' - హిందీలో సల్మాన్ ఖాన్ - రణవీర్ సింగ్ - అమితాబ్ బచ్చన్ లతో సినిమాలు చేస్తోంది పూజాహెగ్డే.

# తమిళనాడులో కుమ్మేస్తున్న రజినీకాంత్ "పెద్దన్న"

సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన 'పెద్దన్న' తెలుగులో పెద్దగా సక్సెస్ అవ్వలేదు. రొటీన్ కంటెంట్ తో తెరకెక్కిన సినిమా కావడంతో



విమర్శలు తప్పలేదు. టాలీవుడ్ పరంగా సినిమాకు పాజిటివ్ రివ్యూలు రాలేదు. దీంతో ఒక్కడ బాక్సాఫీస్ వద్ద తేలిపోయింది. అయితే కోలీవుడ్ లో మాత్రం 'పెద్దన్న' కుమ్మేస్తున్నాడు. మాతృకలో ఈ చిత్రం అన్నాత్తై టైటిల్ తో రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కోలీవుడ్ బాక్సాఫీస్ ని మాత్రం షేక్ చేస్తోంది. ఒక్క తమిళనాడులో నే 150 కోట్ల వసూళ్లను సాధించింది. ఈ విషయాన్ని ట్రేడ్ నిపుణులు మనోబాల విజయబాలన్ ట్విటర్ వేదికగా తెలిపారు.మొదటి వారం 119.53 కోట్లు.. రెండవ వారం 22.52 కోట్లు..మూడవ వారం మొదటి రోజు 1.29 కోట్లు..రెండవ రోజు 1.47 కోట్లు..మూడవ రోజు 1.83 కోట్లు.. నాల్గవ రోజు2.60 కోట్లు.. ఐదవ రోజు 0.46 కోట్లు..ఆరవ రోజు 0.39 కోట్లు వసూళ్లతో మొత్తంగా 150 కోట్లు సాధించింది. ఇక వరల్డ్ వైడ్ గా బాక్సాఫీస్ వసూళ్లు చూసుకుంటే 239.21 కోట్లు సాధించింది. అంటే సినిమా పెద్ద సక్సెస్ అయినట్లే లెక్క. ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కిన చిత్రం కోలీవుడ్ లో మంచి వసూళ్లనే సాధించింది.ఇంకా రజనీకి మార్కెట్ ఉన్న చాలా ఏరియాల్లో మంచి వసూళ్లనే సాధించింది. కొవిడ్ సమయంలో ఈ రేంజ్ వసూళ్లను సాధించిందంటే రజనీ మార్క్ వేసినట్లే కనిపిస్తోంది. మొత్తం ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా 1000 థియేటర్లలో రిలీజ్ అయింది. ఇక శింబు నటించిన 'మానాడు' చిత్రం రిలీజ్ అవ్వడంతో కోలీవుడ్ లో 'అన్నాత్తై' వసూళ్ల పై ప్రభావం పడింది. వసూళ్లు బాగా తగ్గాయి. 'మానాడు' రిలీజ్ కి ముందు ఉన్నంత స్పీడ్ ఇప్పుడు కనిపించలేదు. 'అన్నాత్తై'కి సిరుత్తై శివ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే.

# 'శ్యామ్ సింగ రాయ్' నుంచి బ్యూటీఫుల్ మెలోడీ.. 'ఎదో ఎదో'..!




ఇటీవల 'టక్ జగదీష్' చిత్రాన్ని విడుదల చేసిన నేచురల్ స్టార్ నాని.. ఇప్పుడు "శ్యామ్ సింగ రాయ్" అనే హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ తో ప్రేక్షకులను పలకరించబోతున్నారు. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 24న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. తెలుగుతో పాటుగా తమిళం మలయాళం కన్నడ భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి రానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ ముమ్మరం చేసిన మేకర్స్.. తాజాగా 'ఎదో ఎదో' అనే పాటను విడుదల చేశారు.'ఎదో ఎదో.. తెలియని లోకమా.. ఏదో ఏదో తహతహ మైకమా..' అంటూ సాగిన ఈ గీతం శ్రోతలను అలరిస్తోంది. ఈ సాంగ్ కు మెలోడీ సాంగ్స్ స్పెషలిస్ట్ మిక్కీ జే మేయర్ ఫ్రెష్ ట్యూన్ కంపోజ్ చేశారు. ప్రేమికుడు పక్కన ఉంటే ప్రేయసి ఎలాంటి అనుభూతి చెందుతుందో.. ఆమె మనసులోని భావాలను తెలియజేసేలా గేయ రచయిత కృష్ణ కాంత్ సాహిత్యం రాశారు. చైత్ర అంబడిపూడి వినసొంపుగా ఆలపించారు. నాని - హీరోయిన్ కృతి శెట్టి లపై చిత్రీకరించిన ఈ పాటలో ఇద్దరి మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరింది. చివర్లో లిప్ లాక్ సీన్స్ సాంగ్ లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు - 'రైజ్ ఆఫ్ శ్యామ్' సాంగ్ - టీజర్ విశేష స్పందన తెచ్చుకున్నాయి. ఈ క్రమంలో తాజాగా వచ్చిన 'ఎదో ఎదో' పాట కూడా ఆకట్టుకుంటోంది. 1970స్ కలకత్తా బ్యాక్ డ్రాప్ లో సెట్ చేయబడిన ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఇందులో నాని రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించనున్నారు. కృతి తో పాటుగా సాయి పల్లవి - మడోన్నా సెబాస్టియన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.నిహారిక ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై వెంకట్ బోయనపల్లి భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సాను జాన్ వర్గేష్ సినిమాటోగ్రఫీ అందించగా.. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ చిత్రానికి సత్యదేవ్ జంగా కథ అందించారు. నాని కెరీర్ లోనే బిగ్గెస్ట్ మూవీగా వస్తున్న 'శ్యామ్ సింగ రాయ్' ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# ఎటూ తేల్చుకోలేకపోతున్న సన్‌రైజర్స్.. రషీద్ ఖాన్‌కు గుడ్‌బై.. అదే జరిగితే!



ఐపీఎల్ 15వ సీజన్ కోసం రిటైన్ ప్లేయర్స్ లిస్ట్‌ను సమర్పించడానికి సమయం ఆసన్నమవుతోంది. ఆ క్రమంలో ఆయా జట్లు తుది జాబితా సిద్ధం చేసుకొనే పనిలో పడ్డాయి. ప్రతీ జట్టు గరిష్టంగా నలుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే అవకాశముంది. అందులో ఒక విదేశీ ఆటగాడు తప్పనిసరిగా ఉండాలి. ఈ నేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. ఆజట్టు స్టార్ బౌలర్ రషీద్ ఖాన్‌ను వదులుకోవాలని సన్‌రైజర్స్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ఆ జట్టు కెప్టెన్ విలియమ్సన్‌ను రిటైన్ చేసుకొనే యోచనలో సన్ రైజర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే.. విలియమ్సన్, రషీద్ ఖాన్‌లో ఎవరని రిటైన్ చేసుకోవాలోనే సందిగ్ధంలో పడ్డ సన్‌రైజర్స్.. చివరగా విలియమ్సన్ వైపే మొగ్గు చూపునట్లు సమాచారం.ఒక వేళ రషీద్ ఖాన్‌ను సన్ రైజర్స్ వదులు కున్నట్లయితే.. అతడికి ఈ మెగా వేలంలో భారీ ధర దక్కనుంది. ఎందుకంటే చాలా ఫ్రాంచైజీలు అతడి సేవలు పొందాలని భావిస్తున్నాయి. ఒకవేళ రషీద్ వేలంలో పాల్గొంటే.. తిరిగి మళ్లీ అతడిని దక్కించుకోవడం సన్‌రైజర్స్‌కు చాలా కష్టం అవుతుంది. ఇక ఐపీఎల్-2022లో లక్నో, అహ్మదాబాద్ రూపంలో కొత్త జట్లు చేరడంతో ఈ లీగ్ మరింత రసవత్తరంగా జరగనుంది. కాగా వచ్చే సీజన్ కోసం మెగా వేలం డిసెంబర్‌లో ప్రారంభం కానుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**